
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

బుధవారం 3 జూలై 2024







పీ అరుణ్‌బాబు | వెంకటమురళి | రాజకుమారి | శ్యాంప్రసాద్ | సీహెచ్ శ్రీధర్

కొత్త కలెక్టర్లు

- పల్నాడుకు అరుణ్‌బాబు
- బాపట్ల జిల్లాకు వెంకటమురళి
- గుంటూరు, పల్నాడు, బాపట్ల జేసీలకు ఉద్యోగోన్నతి
- గుంటూరు జేసీ రాజకుమారి నంద్యాల కలెక్టర్‌గా బదిలీ
- పల్నాడు జేసీ శ్యాంప్రసాద్ పార్వతీపురం మన్యం జిల్లాకు..
- బాపట్ల జేసీ శ్రీధర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా నియామకం

గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, జూలై 2: కూటమి ప్రభుత్వం మంగళవారం చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలువురుకి స్థానచలనం కలిగింది. ఇటీవలే గుంటూరు, బాపట్ల కలెక్టర్లను మార్చగా తాజాగా పల్నాడు కలెక్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వం మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మూడు జిల్లాల జాయింట్ కలెక్టర్లకు ఉద్యోగోన్నతి కల్పించింది. పల్నాడు జిల్లాకు పీ అరుణ్‌బాబు, బాపట్ల జిల్లాకు వెంకటమురళిలను కలెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న పీ అరుణ్ బాబును పల్నాడు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసింది. పల్నాడు జిల్లాకు మూడో కలెక్టర్‌గా అరుణ్‌బాబు బాధ్యతలు స్వీకరించనున్నారు. 2014 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అరుణ్‌బాబు గతంలో నరసరావుపేట, గురజాల ఆర్డీవోగా పని చేశారు. జిల్లాలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింస నేపథ్యంలో అప్పటి కలెక్టర్ శివశంకర్‌ని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో రెండో కలెక్టర్ గా శ్రీకేష్ బాలాజీలత్కర్ గత నెల 19న బాధ్యతలు చేపట్టారు. పోస్టింగ్ కోసం వేచి ఉన్న కలెక్టర్ శివశంకర్‌ను వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఇక గుంటూరు పూర్వ కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి పోస్టింగ్ ఇవ్వ లేదు. ఇటీవల బదిలీల్లో ఆయనను ప్రభుత్వ సాధారణ పరిపాలన విభా గంలో రిపోర్టు చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే.

ట్రైబల్ వెల్ఫేర్ నుంచి బాపట్లకు..

ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న వెంకటమురళిని బాపట్ల జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. 2015 బ్యాచ్‌కు చెందిన ఆయన 2020-22లో ఉమ్మడి ప్రకాశం, 2022-23 వరకు పశ్చిమ గోదావరి జేసీగా సేవలందించారు. అంతకుముందు 2010-13 మధ్య కర్నూలు, 2013 నుంచి 2015 వరకు విశాఖపట్నం, 2017 నుంచి 2019 వరకు విజయనగరం ఆర్డీవోగా పని చేశారు. ఆ తర్వాత ఏడాది పాటు ప్రొటోకాల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈయన స్వస్థలం అనంతపూర్ కాగా కడప జిల్లా మైదుకూరులో స్థిరపడ్డారు. కలెక్టర్‌గా తొలి పోస్టింగ్ ఇదే కావడం గమనార్హం. ప్ర భుత్వ ప్రాధ మ్యాలకు అనుగుణంగా పనిచేస్తానని వెంకటమురళి తెలిపారు. నిర్లక్ష్యానికి తావులేకుండా, అవినీతి రహిత పాలన అందిస్తానని తెలిపారు. మంచి రోజు చూసుకుని బాధ్య తలు చేపడతానని ఆంధ్రజ్యోతికి తెలిపారు.

జేసీల నుంచి కలెక్టర్లుగా..

గుంటూరు, బాపట్ల, పల్నాడు జాయింట్ కలెక్టర్లుగా విధులు నిర్వహించిన రాజకుమారి గణియా, చామకూరి శ్రీధర్, ఏ శ్యాంప్రసాద్‌లకు తాజా బదిలీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించింది. ఇంతకాలం జేసీలుగా ఉన్న వీరిని కలెక్టర్లుగా వేర్వేరు జిల్లాలకు బదిలీ చేసింది. గుంటూరు జేసీ రాజకుమారిని నంద్యాల జిల్లా కలెక్టర్‌గా నియమించింది. రాజకుమారి 2021లో తూర్పు గోదావరి నుంచి బదిలీపై గుంటూరుకి వచ్చారు. 2022లో జిల్లా పునర్విభజన జరిగినప్పుడు ఆమెను ఇక్కడే కొనసాగిస్తూ అప్పటి ప్రభుత్వం జేసీగా నియమించింది. ఇంచుమించు మూడేళ్ల పాటు జిల్లాలో కొనసాగారు.

- పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ పార్వతీపురమన్యెం జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. 2016 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శ్యాంప్రసాద్ పల్నాడు జిల్లాకు తొలి జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.
- బాపట్ల జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఏడాదికి పైగానే ఇక్కడ పనిచేసిన ఆయనకు ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించింది. ఇటీవల బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా బదిలీ కాగా ఇంతకాలం ఇన్‌చార్జి కలెక్టర్‌గా శ్రీధర్ ఉన్నారు. వెంకటమురళిని ప్రభుత్వం కలెక్టర్‌గా నియమించడంతో కలెక్టర్‌గా అదనపు బాధ్యతల నుంచి కూడా జేసీ రిలీవ్ అవనున్నారు.

సచివాలయం సందిగ్ధం



- దిగజారిన పంచాయతీరాజ్ వ్యవస్థ
- ఉత్సవ విగ్రహాలుగా సర్పంచులు, స్థానిక ప్రతినిధులు
- ఉద్యోగులను ఆయా శాఖలకు బదిలీ చేస్తారంటూ ఊహాగానాలు
- తద్వారానే మానవ వనరుల సద్వినియోగం సాధ్యమంటున్న నిపుణులు

సచివాలయం.. పాలనను ప్రజల దరికి చేర్చేందుకు అని వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే స్థానిక స్వపరిపాలన లక్ష్యంతో రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ వ్యవస్థ అత్యంత దయనీయంగా మారింది. జగన్ మానసపుత్రికగా భావించి.. ఉద్యోగ నియామకాలను పెద్ద ఎత్తున చేపట్టి సర్వాధికారాలను అప్పగిం చారు. ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారగా.. పంచాయతీరాజ్‌కు అధికారాలు, విధులు లేకుండా పోయింది. సచివాలయ వ్యవస్థ ప్రమాదకరమని మేధావులు ఆరోపించగా.. సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రతినిధులు ఆగ్రహించారు. అయితే తాజా ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడటంతో ఈ సచివాలయ వ్యవస్థ ప్రస్తుతం సందిగ్ధంలో పడింది. ఉద్యోగుల మధ్య గత నెలరోజులుగా ఇదే చర్చ సాగు తోంది. ఇప్పటికే వలంటీర్ వ్యవస్థ ఎక్కడా కనిపించకపోవడంతో సచివాలయ వ్యవస్థలో కూడా మార్పు లు అనివార్యమన్న భావన ఇటు ఉద్యోగుల్లోను, అటు నిపుణుల్లోనూ వ్యక్తమవుతోంది.

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశంలో.. రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రయత్నించింది. విధులు, హక్కులు, నిధులు స్థానిక ప్రభుత్వాలకే ఇవ్వాలన్న పోరాటం ఎప్పటి నుంచి ఉంది. అయితే దీనికిభిన్నంగా 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. జగన్ తన కోసం ప్రత్యేకంగా రూపొందించుకున్న వ్యవస్థగా ముద్రపడిన సచివాలయ వ్యవస్థ ఉనికి ప్రస్తుతం సందిగ్ధంలో పడింది. వైసీపీ ఘోర పరాభవం, ఎన్డీఏ కూటమి విజయంతో ఈ వ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులను ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీలకు కేటాయించడంతో ఆ భావనకు మరింత బలం చేకూరుతోంది. వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన సచివాలయ వ్యవస్థ అన్ని వ్యవస్థలపై తన ప్రభావాన్ని చూపింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖ, రిజిస్ట్రేషన్, వ్యవసాయ శాఖలు మొదలు అన్ని శాఖల పనులకు కేంద్రమైంది. మొత్తం ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అన్ని పనులూ అక్కడే చేయించుకోవాల్సిన పరిస్థితి వచ్చిపడింది. దీంతో ఐదేళ్లకాలంలో సచివాలయ వ్యవస్థ ప్రభుత్వరంగానికి ప్రత్యామ్నాయమైన ఒక బలమైన సమాంతర వ్యవస్థగా మారింది. ప్రభుత్వ శాఖలన్నీ నామమాత్రంగా మారిపోయాయి. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సంబంధం దాదాపుగా తెగిపోయింది. ప్రజల వద్దకు పరిపాలన, సదుపాయాలు తెస్తున్నామని చెబుతూనే ప్రజలతో ప్రభుత్వానికి ఉన్న అనుబంధాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారా గత ప్రభుత్వం తెగదెంపులు చేసింది. ఈ నేపథ్యంలో సమాజంలో తీవ్ర అందోళన నెలకొంది.

ఈ- సేవ, మీ- సేవలకు చెల్లు చీటీ

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో మొత్తం 13 వేల గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక రకాల విధులు నిర్వహిస్తున్నారు. వీటి ద్వారా ఆధార్ కార్డులు మొదలు పాన్ కార్డులు, ఓటర్ కార్డులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నమోదు, జారీ జరుగుతోంది. కొత్తగా రేషన్ కార్డులు కావాలన్నా, ఉన్న రేషన్ కార్డును రెండుగా చేయాలన్నా సచివాలయమే దిక్కయింది. డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్సీబుక్కుల జారీ, నవదంపతుల వివాహ ధ్రువీకరణ, స్థలాలు, పొలాల రిజిస్ట్రేషన్, ఈసీ, అడంగల్ నకళ్లు, పట్టాదార్ పాసు పుస్తకాల జారీ విద్యుత్ మీటర్ల దరఖాస్తు, జారీ వంటి 543 రకాల సేవలు అందిస్తున్నారు. ఈ సేవలన్నీ గతంలో ఆయా ప్రభుత్వ శాఖలు నేరుగా అందేవి. ఇప్పుడు కూడా ఆ శాఖలే ఆ సేవలను అందిస్తున్నా, వాటిని సచివాలయాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారు. గతంలో ఈ సేవలన్నీ మీ- సేవ, ఈ- సేవ, సీఎస్‌సీ కేంద్రాల ద్వారా జరిగేది. వాటి ద్వారా రాష్ట్రంలో కొన్ని లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొందారు. తద్వారా అది ఒక స్వయం ఉపాధిరంగంగా ఉంది. సచివాలయ వ్యవస్థ కారణంగా ఇప్పుడు వారందరూ ఉపాధి కోల్పోయి వీధినపడ్డారు. వారంతా తిరిగి పాత పద్ధతిలో మీ- సేవ, ఈ- సేవలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

అంగన్వాడీలపై సచివాలయాల పెత్తనం

స్త్రీ, శిశు సంక్షేమ పరిధిలో ఉండే అంగన్వాడీ కేంద్రాలపై సచివాలయాలకు అజమాయిషీ ఇవ్వడం సర్వత్రా విమర్శలకు దారి తీసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలపై సచివాలయాల పెత్తనం పెరిగింది. దీంతో అంగన్వాడీ ఉద్యోగులు సొంత శాఖ పరిధిలో కాకుండా సచివాలయ ఉద్యోగుల పరిధిలో పనిచేయాల్సి వచ్చింది. కిందటేడాది తమ వేతనాలు, అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు అం దోళన చేసినప్పుడు ఆ ఆందోళనను నీరుగార్చేం దుకు గత వైసీపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగు లనే అస్త్రాలుగా వాడుకుంది. దీంతో సచివాలయ ఉద్యోగులపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది.

అడ్డుగోడలా..

సచివాలయ వ్యవస్థ ప్రజలకు, ప్రభుత్వ శాఖలకు మధ్య అడ్డుగోడలా మారింది. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు కావాలన్నా సచివాలయాన్ని సంప్రదించాలి. ప్రజలకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా, రేషన్ కార్డులు కావాలన్నా సచివాలయ సిబ్బంది వద్దకు వెళ్లాలి. ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాలన్నా సచివాలయం గడపతొక్కాలి. పింఛన్లు మంజూరు చేయాలన్నా సచివాలయమే దిక్కు. పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్నా, చివరికి లైసెన్సులు, పాన్ కార్డులు, విద్యుత్ మీటర్లు కావాలన్నా అన్నింటికీ సచివాలయమే దిక్కయింది.. ఇలా ప్రతీ విషయంలోనూ సచివాలయం కేంద్రంగా వైసీపీ పాలన సాగింది. అయితే ఇక్కడ ఆయా సేవలు సులువుగా అందేవా అంటే ఆ పరిస్థితి అక్కడ ఉండేది కాదు. దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వచ్చేది.

అధికారాలకు కత్తెర



సచివాలయ వ్యవస్థ ప్రజా ప్రతినిధుల అధికారాలకు కత్తెర వేసిన సమాంతర వ్యవస్థగా మారింది. ముఖ్యమంత్రికి కూడా లేని చెక్ పవర్ ఉన్న సర్పంచులు నేడు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసే సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ సభలను ఎందుకూ కొరగానివిగా మార్చి గత ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనను అపహాస్యం చేసింది. సంక్షేమ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేయాల్సిన గ్రామ సభ, గ్రామ పంచాయతీలు పక్కకుపోయి, ఆ బాధ్యత వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి దక్కింది. దీంతో ప్రజలు ఎన్నుకున్న సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా వస్తుండడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచుల ముఖాలు చూసేవారు కూడా లేకుండా పోయారు. తాము ఎందుకు ప్రజా ప్రతినిధులుగా ఎంపికయ్యామో కూడా తెలియని అయోమయస్థితి వారికి దాపురించింది. రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాప్రాతినిధ్య చట్టం, 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలను తెచ్చారు. అయితే వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. సమాంతర వ్యవస్థగా మారిన సచివాలయ వ్యవస్థ మొత్తంగా పరిపాలనా వ్యవస్థకు ఆటంకంగా మారుతుందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్పు అనివార్యమన్న వాతావరణం కనిపిస్తోంది. ఉద్యోగులందరినీ సంబంధిత శాఖల్లో వున్న ఖాళీల్లోకి బదిలీ చేస్తే ఆయా శాఖలు బలోపేతం అవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అం దుతాయని చెబుతున్నారు.

కుల ధ్రువీకరణకు.. కష్టాలు



- ఈఏపీసెట్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల ఇక్కట్లు
- మార్చి, ఏప్రిల్ మాసాల్లో తీసుకున్నవి చెల్లుబాటు కావు
- 2024-25 సర్టిఫికెట్లకు మాత్రమే ఆన్‌లైన్ అనుమతి
- చెల్లుబాటు కాని శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు
- మీ సేవా, సచివాలయాల చుట్టూ విద్యార్థుల ప్రదక్షిణ
- రిజర్వేషన్ కోల్పోతామని అభ్యర్థుల ఆందోళన

గుంటూరు(విద్య), జూలై 2: ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలల్లో ప్రవేశాలకు ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో నెలకొన్న సందిగ్ధత విద్యార్థుల్ని తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఏపీఈఏపీసెట్‌కు అర్హత సాధించన వారు దాదాపు 16 వేల మందికిపైగానే ఉన్నారు. కౌన్సెలింగ్ కోసం ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు పూర్తికాగానే మార్చి, ఏప్రిల్ మాసాల్లో అనేక మంది విద్యార్థులు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు తీసుకున్నారు. అయితే సదరు సర్టిఫికెట్లు 2023-24 విద్యాసంవత్సరానికి జారీ చేశారు. తాజాగా ఈ సర్టిఫికెట్లు కౌన్సెలింగ్‌కు ఉపయోగ పడటం లేదని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. రెండు మూడు నెలల క్రితం తీసుకున్న సర్టిఫికెట్లు ఉపయోగపడక పోవడంతో రిజర్వేషన్ కోల్పోయి తాము తీవ్రంగా నష్టపో తామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తర్వులు పట్టించుకోకుంటే ఎలా?

కులధ్రువీకరణ పత్రాలు ఒకసారి తీసుకుంటే అవి శాశ్వతంగా ఉపయోగపడతాయని గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పుడు కౌన్సెలింగ్‌లో ఇటువంటి ఉత్తర్వులు అమలు చేయడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 7లోగా ఆన్‌లైన్‌లో ఈఏపీసెట్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందులో తాజాగా తీసుకున్న సర్టిఫికెట్లు(2024-2025) మాత్రమే అప్‌లోడు అవుతున్నాయి. వాస్తవంగా కుల ధ్రువీకరణపత్రాలు తీసుకోవాలంటే దాదాపు నెల రోజులపైనే సమయం పడుతుంది. జిల్లాలో ఉన్న సచివాలయాల్లో పూర్తి స్థాయిలో వీఆర్‌వోలు అందుబాటులో లేరు. దీంతో కులధ్రువీకరణ పత్రాల దరఖాస్తు కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లో తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రాలు ఈఏపీసెట్‌కు అనుమతించాలని, గతంలో తీసుకున్న సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

షెడ్యూల్ ఇదే..

- ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజుచెల్లింపు, రిజిస్ట్రేషన్ : ఈనెల 7 వరకూ.
- ధ్రువపత్రాల పరిశీలన : ఈనెల 4నుంచి 10 వరకూ
- వెబ్ ఆప్షన్ల నమోదు :ఈనెల 8నుంచి 12వరకూ.
- ఆప్షన్ల మార్పు : ఈనెల 13
- సీట్ల కేటాయింపు : ఈనెల 16
- కళాశాలల్లో రిపోర్టింగ్ : ఈనెల 17నుంచి 22 వరకూ.
- తరగతుల ప్రారంభం : 19 నుంచి
- విద్యార్థులు సిద్ధం చేసుకోవాల్సినవి : ర్యాంకు కార్డు, మార్కులజాబితా, హాల్‌టికెట్, పుట్టినరోజు, టీసీ, స్టడీ ధ్రువపత్రం, ఈడబ్ల్యూఎస్, నివాస, కులధ్రువీకరణ, ఆదాయ, స్థానికత ధ్రువపత్రాలను విద్యార్థులు సిద్ధంచేసుకోవాలి.
- పీహెచ్, క్యాప్, ఎన్‌సీసీ, స్కౌట్స్, గైడ్స్, స్పోర్ట్స్, గేమ్స్, ఆంగ్లో ఇండియన్ కేటగిరీ అభ్యర్థులకు మాత్రం ఈనెల 6 నుంచి విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు.

ప్రారంభమైన రిజిస్ట్రేషన్

ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలల్లో ప్రవేశం కోసం ఏపీ ఈఏపీసెట్ విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈ నెల 7వ తేదీలోగా రిజిస్ట్రేషన్ పక్రియ ముగించుకుని జూలై 4 నుంచి ధ్రువీకరణపత్రాల పరిశీలన ప్రారంభం కానుంది.

ప్రజాదర్బార్‌లో వినతుల వెల్లువ

వివిధ ప్రాంతాల నుంచి భారీగా వచ్చిన అర్జీదారులు


తాడేపల్లి, జూలై 2: తాడేపల్లి నివాసంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు విచ్చేసి తమ సమస్యలు పరిష్కారం కోరుతూ లోకేశ్‌కు వినతిపత్రాలు అందిస్తున్నారు. దివ్యాంగులు పలు శాఖల ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, యువత, వివిధ సంఘాల వారు తమ సమస్యల పరిష్కారం కోరుతూ లోకేశ్‌ను కలిసి అర్జీలను అందించడానికి బారులు తీరుతున్నారు. దీంతో ఉండవల్లి కరకట్ట తెల్లవారుజాము నుంచే అర్జీదారులతో కిటకిటలాడుతోంది. ఆయా సమస్యలపై లోకేశ్ అర్జీదారులకు భరోసా ఇస్తూ సంబంధిత సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో సమస్యల పరిష్కార వేదికగా ప్రజాదర్బార్ నిలిచిందని అర్జీదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉత్తర్వులు పొంది ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన బదిలీలకు అవకాశం కల్పించాలని పలువురు ఉపాధ్యాయులు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో 117 జీవో కారణంగా దూరప్రాంతాలకు బదిలీ అయి అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ బదిలీల్లో భారీ అవినీతి జరిగిందని, నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. కాగా తన కుమార్తె దివ్యాంగ పెన్షన్‌ను కారణం లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన సుజాత లోకేశ్‌ను కోరారు. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందనే కారణంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన ఇందిర కోరారు. భర్తలేని తనకు ఒంటరి మహిళ పెన్షన్‌ను మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగికి చెందిన ధనలక్ష్మి విన్నవించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని సీతానగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు కోరారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన కుమారుడి వైద్యానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన రమేష్ విజ్ఞప్తి చేశారు. నిరుపేద అయిన తాను నర్సింగ్ చదివానని, తనకు స్టాఫ్ నర్సుగా ఉద్యోగం కల్పించాలని ఉండవల్లికి చెందిన పద్మావతి కోరారు. తాడేపల్లి ఐవోసీకి ఎదురుగా ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్లు, డ్రెయినేజి వీధి దీపాలు మంచినీటి వసతి కల్పించాలని తాడేపల్లి ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేశ్ అర్జీదారులకు హామీ ఇచ్చారు.



బారులు తీరిన అర్జీ దారులు



దివ్యాంగురాలి అర్జీ అందుకుంటున్న మంత్రి లోకేశ్



ఏపీ టెట్ నోటిఫికేషన్

దిక్సూచి
DIKSUCHI

మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్య విభాగం- 'ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఏపీ టెట్) 2024' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ పాఠశాలలు సహా ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, ప్రైవేట్ ఎయిడెడ్/అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటోతరగతి నుంచి ఎనిమిదోతరగతి ఉపాధ్యాయుల ఎంపికకు టెట్ అర్హత తప్పనిసరి. రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నోటిఫికేషన్ వెలువడింది.

టెట్ వివరాలు

- ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. ఇందులో 1ఎ, 1బి, 2ఎ, 2బి అనే నాలుగు పేపర్లు ఉంటాయి. రెగ్యులర్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు బోధించాలనుకునేవారు 1ఎ పేపర్‌ను, ఆరోతరగతి నుంచి ఎనిమిదోతరగతి వరకు బోధించాలనుకునేవారు 2ఎ పేపర్‌ను రాయాలి. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూళ్లలో ఒకటోతరగతి నుంచి అయిదో తరగతి వరకు బోధించాలనుకునేవారు 1బి పేపర్‌ను, ఆరోతరగతి నుంచి ఎనిమిదోతరగతి వరకు బోధించాలనుకునేవారు 2బి పేపర్‌ను రాయాలి. టెట్ ఎగ్జామ్‌లో అర్హత సాధించాలంటే జనరల్ అభ్యర్థులకు కనీసం 60 శాతం మార్కులు; బీసీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 40 శాతం మార్కులు రావాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టీచర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఏపీ టెట్ స్కోర్‌కు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ఒక అభ్యర్థి ఎన్నిసార్లయినా టెట్ రాయవచ్చు. టెట్ స్కోర్ వ్యాలిడిటీ జీవితకాలం ఉంటుంది.
- ప్రతి పేపర్లో 150 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు. ప్రశ్నపత్రం ఇంగ్లీష్, అభ్యర్థి ఎంచుకొన్న లాంగ్వేజ్‌లలో ఉంటుంది.
- 1ఎ పేపర్లో చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ పెడగాగి, లాంగ్వేజ్-1, ఇంగ్లీష్‌లాంగ్వేజ్, మేథమెటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ అంశాల నుంచి ఒక్కోదానిలో 30 ప్రశ్నలు అడుగుతారు.
- 1బి పేపర్లో చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ పెడగాగి-స్పెషల్ ఎడ్యుకేషన్, లాంగ్వేజ్-1, ఇంగ్లీష్ లాంగ్వేజ్, మేథమెటిక్స్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ అంశాల నుంచి ఒక్కోదానిలో 30 ప్రశ్నలు ఇస్తారు.



- 2ఎ పేపర్లో చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ పెడగాగి, లాంగ్వేజ్-1, ఇంగ్లీష్ అంశాల నుంచి ఒక్కోదానిలో 30 ప్రశ్నలు ఇస్తారు. మేథమెటిక్స్ బయలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ అంశాలు లేదా సోషల్ స్టడీస్ లేదా లాంగ్వేజ్ నుంచి 60 ప్రశ్నలు ఇస్తారు.
- 2బి పేపర్లో చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ పెడగాగి-స్పెషల్ ఎడ్యుకేషన్, లాంగ్వేజ్-1, ఇంగ్లీష్ లాంగ్వేజ్ అంశాల నుంచి ఒక్కోదానిలో 30 ప్రశ్నలు; డిజెబిలిటీ స్పెషలైజేషన్ అండ్ పెడగాగి నుంచి 60 ప్రశ్నలు ఇస్తారు.
- లాంగ్వేజ్-1 కింద తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్, కన్నడ, తమిళం, ఒడియా, సంస్కృతం భాషల్లో ఒకదాన్ని ఎంచుకోవాలి.

- **దరఖాస్తు ఫీజు:** రూ.750
- **ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ:** జూలై 16
- **దరఖాస్తు దాఖలుకు చివరి తేదీ:** జూలై 17
- **ఆన్‌లైన్ మాక్ టెస్ట్‌లు:** జూలై 16 నుంచి
- **హాల్ టికెట్ డౌన్‌లోడింగ్:** జూలై 25 నుంచి
- **ఏపీ టెట్ 2024 తేదీలు:** ఆగస్టు 5 నుంచి 20 వరకు
- **ప్రాథమిక 'కీ'ల విడుదల:** ఆగస్టు 10 నుంచి
- **'కీ'పై అభ్యంతరాల స్వీకరణ:** ఆగస్టు 11 నుంచి 21
- **ఫైనల్ కీ విడుదల:** ఆగస్టు 25
- **ఫలితాలు విడుదల:** ఆగస్టు 30
- **వెబ్‌సైట్:** http://cse.ap.gov.in

ఎవరు రాయొచ్చంటే..

- 1ఎ పేపర్ రాయాలంటే ఏపీ బీఐఈ నుంచి 50 శాతం మార్కులతో ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల 'డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్'(డీఈఎల్ఈడీ)/నాలుగేళ్ల 'బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్'(బీఈఎల్ఈడీ)/రెండేళ్ల 'డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్-స్పెషల్ ఎడ్యుకేషన్' పూర్తిచేసి ఉండాలి. ద్వితీయశ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్ఈడీ) పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- 1బి పేపర్ రాయాలంటే ఏపీ బీఐఈ నుంచి 50 శాతం మార్కులతో ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల 'డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్'(డీఈడీ)-'స్పెషల్ ఎడ్యుకేషన్' పూర్తిచేసి ఉండాలి. ఏడాది 'డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్'(డీఎస్ ఈ) ఉత్తీర్ణులు; 'డిప్లొమా ఇన్ కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్'(డీసీబీఆర్)/'డిప్లొమా ఇన్ మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్'(ఎంఆర్‌డబ్ల్యు)/'డిప్లొమా ఇన్ హియరింగ్ లాంగ్వేజ్ అండ్ స్పీచ్'(డీహెచ్ఎల్ఎస్)/'డిప్లొమా ఇన్ ఒకేషనల్ రిహాబిలిటేషన్-మెంటల్ రిటార్డేషన్'(డీవీఆర్-ఎంఆర్)/'డిప్లొమా ఇన్ ఒకేషనల్ ట్రెయినింగ్ అండ్ ఎంప్లాయిమెంట్-మెంటల్ రిటార్డేషన్'(డీవీటీఈ-ఎంఆర్)/పీజీ డిప్లొమా ఇన్ కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్(పీజీడీసీబీఆర్) ఉత్తీర్ణతతో పాటు ఆర్నెల్ల సర్టిఫికెట్ కోర్సు(ఎడ్యుకేషన్ ఆఫ్ చిల్డ్రన్-స్పెషల్ నీడ్స్) పూర్తిచేసినవారు; జూనియర్ డిప్లొమా ఇన్ టీచింగ్ డెఫ్ ఉత్తీర్ణులు; ప్రైమరీ లెవెల్ టీచర్ ట్రెయినింగ్ కోర్స్ ఇన్ విజువల్ ఇంపైర్‌మెంట్ పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- 2ఎ పేపర్ రాయాలంటే డిగ్రీ/పీజీతోపాటు బీఈడీ పూర్తిచేసి ఉండాలి. ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు నాలుగేళ్ల బీఈఎల్ఈడీ ఉత్తీర్ణులు; ఏదేని డిగ్రీతోపాటు ఏడాది వ్యవధి గల బీఈడీ(స్పెషల్ ఎడ్యుకేషన్) పూర్తిచేసినవారు; 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణతతోపాటు మూడేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ-ఎంఈడీ పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- 2బి పేపర్ రాయాలంటే డిగ్రీ/పీజీతోపాటు బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసి ఉండాలి. బీఈడీ(జనరల్)తోపాటు ఏడాది డిప్లొమా-స్పెషల్ ఎడ్యుకేషన్/పీజీ డిప్లొమా-స్పెషల్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణులు; బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్‌తోపాటు పీజీ ప్రొఫెషనల్ సర్టిఫికెట్ ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణులు; పీజీ డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్-మెంటల్ రిటార్డేషన్ ఉత్తీర్ణులు; సెకండరీ లెవెల్ టీచర్ ట్రెయినింగ్ కోర్స్ ఇన్ విజువల్ ఇంపైర్‌మెంట్ పూర్తిచేసినవారు; సీనియర్ డిప్లొమా ఇన్ టీచింగ్ డెఫ్ ఉత్తీర్ణులు; బీఏ-బీఈడీ ఇన్ విజువల్ ఇంపైర్‌మెంట్ పూర్తిచేసినవారు కూడా అర్హులే.
- లాంగ్వేజ్ టీచర్లు మాత్రం లాంగ్వేజ్ సబ్జెక్ట్‌లో డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజ్ పూర్తిచేసి ఉండాలి. డిగ్రీ ఇన్ లిటరేచర్; పీజీ(లాంగ్వేజ్ సబ్జెక్ట్)తో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రెయినింగ్ సర్టిఫికెట్ ఉత్తీర్ణులు; బీఈడీ (లాంగ్వేజ్) పూర్తిచేసినవారు కూడా అర్హులే.

SCHOLARSHIP ALERT

Description: Swami Vivekanand Scholarship for Academic Excellence Scheme 2024 (formerly Rajiv Gandhi Scholarship) is an initiative of the Government of Rajasthan, for students planning to pursue undergraduate, postgraduate, Ph.D., and post-doctoral research programs abroad.

Swami Vivekanand Scholarship for Academic Excellence Scheme 2024

Eligibility: Applicants must be Indian citizens residing in Rajasthan, pursuing a UG, PG, Ph.D. or postdoctoral program, and be under 35 years old on July 1st of the financial year. Applicants must meet the specified income criteria to be eligible for the scholarship.

Prizes & Rewards: A monthly living expenses of up to 1,00,000 and other benefits

Last Date: 15-01-2025 *Application:* Online

Short Url: www.b4s.in/ aj/RGAE1

Kotak Junior Scholarship

Description: Under the CSR initiative on Education & Livelihood by the Kotak Mahindra Group Companies, Kotak Education Foundation invites applications for Kotak Junior Scholarship 2024-25 from Class 10 passed students within the Mumbai Metropolitan Region.



Eligibility: Applicants must have obtained over 85% marks in their Class 10 board examination (SSC/CBSE/ICSE) in 2024.

- They must have secured admission in Class 11 at junior colleges/schools for Arts, Commerce or Science streams in the Mumbai Metropolitan Region (MMR) for the academic year 2024-25.
- The annual family income of applicants must be INR 3,20,000 or below.
- Students must reside within the Mumbai Metropolitan Region (MMR).

Prizes & Rewards: Scholarship of INR 3,500 per month along with mentorship support, academic assistance, career guidance, and exposure visits.

Last Date to Apply: 15-07-2024

Application mode: Online only

Short Url: www.b4s.in/aj/KJSP2

TOEFL India Championship

Description: An initiative of ETS India Private Limited to help undergraduate students and working professionals pursue their dream of studying abroad.

Eligibility: Participants must currently be enrolled in the 3rd or 4th year of undergraduate studies at an accredited Indian higher education institution (college or university). Additionally, applicants who have completed their undergraduate or graduate studies in India and are seeking higher education abroad, or those with up to two years of verifiable professional work experience, are also eligible to apply.

Prizes & Rewards: Total prize money of 15 lacs

Last Date to Apply: 31-07-2024

Application mode: Online applications only


Short Url: www.b4s.in/aj/TOIC1

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/oYryGaKలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

15 రోజుల షూట్‌తో పూర్తి





శంకర్

'గేమ్ ఛేంజర్' చిత్రం మరో 15 రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. 'భారతీయుడు 2' రిలీజవ్వగానే పెండింగ్ పార్ట్‌ను పూర్తి చేస్తాను. 'గేమ్‌చేంజర్', 'భారతీయుడు' చిత్రాల మధ్య పోలిక లేదు. అవి రెండూ పూర్తిగా వేటికవే భిన్నమైనవి. సీక్వెల్ చేయడానికి అవసరమైన మలుపులు 'గేమ్ ఛేంజర్' కథలో లేవు కాబట్టి అలాంటి ప్రయత్నమేదీ చేయడం లేదు' అని దర్శకుడు శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో కమల్‌హాసన్ కథానాయకుడిగా నటించిన 'భారతీయుడు 2' చిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శంకర్ మీడియాతో ముచ్చటించారు.

- 'భారతీయుడు' చిత్రానికి మూడో పార్ట్ కూడా ఉంది. మరో ఆరునెలల్లో దాన్ని కూడా విడుదల చేస్తాం. పలు రాష్ట్రాల్లో జరిగే కథ కావడంతో నిడివి పెరిగింది. ప్రతి సన్నివేశం ప్రేక్షకులను కట్టి పడేస్తుంది. ఎడిటింగ్‌లో ఒక్క సన్నివేశం కూడా తీసేయడానికి నా మనసు ఒప్పుకోలేదు. అందుకనే 'భారతీయుడు 3' ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం.
- భవిష్యత్‌లో జేమ్స్‌బాండ్ తరహా చిత్రాలు చేయాలనుకుంటున్నాను. అలాగే చారిత్రక, సైన్స్ ఫిక్షన్ కథాంశాలతో సినిమాలు చేసే ఆలోచన ఉంది. వీఎఫ్ఎక్స్‌ను ఉపయోగించుకొని మంచి చిత్రాలు తెరకెక్కించే ఆలోచన ఉంది. ఆ సినిమాలు అందరినీ ఆశ్చర్యపరిచే స్థాయిలో ఉంటాయి.
- శంకర్ సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేయాలనే ఆలోచన వచ్చింది. దాని గురించి నా స్నేహితులు, సహాయ దర్శకులు, కుటుంబ సభ్యులకు చెప్పినప్పుడు ఎవ్వరూ పెద్దగా ఎగ్జైట్ అవ్వలేదు. దాంతో ఆ ఆలోచన విరమించుకున్నాను. రజనీకాంత్, కమల్‌హాసన్‌తో మల్టీస్టారర్ ప్లాన్ చేశా. కానీ కమల్ హాసన్ బిజీగా ఉండడంతో కుదరలేదు.
- ఇప్పుడు సినిమాల్లో టెక్నాలజీ బాగా ఎక్కువైంది. దాంతో అద్భుతాలు సృష్టించవచ్చు. కానీ నా దృష్టిలో ఏఐ కన్నా మనిషి ఆలోచనలే శక్తిమంతమైనవి. ఇప్పుడే కాదు ఎప్పటికీ ఏఐ కన్నా మనిషి ఆలోచనలే ముందుంటాయి.
- తప్పకుండా షారూఖ్‌ఖాన్‌తో సినిమా చేస్తాను. మంచి స్ర్కిప్ట్ కుదరాలి. అట్లీ, లోకేశ్ కనగరాజ్ లాంటి దర్శకులు సృజనాత్మకంగా చిత్రాలను తెరకెక్కిస్తున్నారు. 'ట్వల్త్ ఫెయిల్' చిత్రం నాకు బాగా నచ్చింది.

అపరిచితుడు రీమేక్‌ను పక్కనపెట్టాం



రణ్‌వీర్‌సింగ్‌తో హిందీలో 'అపరిచితుడు' రీమేక్ చిత్రం లేనట్టే. ప్రస్తుతానికి ఆ చిత్రాన్ని పక్కనపెట్టినట్లు బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శంకర్ చెప్పారు. ఆ చిత్ర నిర్మాత జయంతిలాల్ గడ నాతో 'అపరిచితుడు' రీమేక్ కన్నా మరింత భారీ చిత్రం తీయాలనుకోవడమే దానికి కారణమని శంకర్ తెలిపారు. 'ఈ రీమేక్‌ను ప్రకటించాక కొత్త కాన్సెప్ట్‌లతో పలు పాన్ ఇండియా చిత్రాలు వచ్చాయి, మంచి విజయాన్ని అందుకొన్నాయి. దాంతో మా నిర్మాత మనసు మార్చుకున్నారు. ప్రస్తుతానికైతే 'అపరిచితుడు' రీమేక్‌ను పక్కనపెట్టినట్లే. చేతిలో ఉన్న సినిమాలు పూర్తి చేశాక దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం' అని శంకర్ చెప్పారు.

కష్టంతోనే అదృష్టం



మన వంతు కష్టపడాలి, అప్పుడే అదృష్టం కూడా కలిసి వస్తుంది అని నమ్ముతాను అన్నారు రష్మిక మందన్న. సినిమా జయాపజయాలపై తన ఆలోచనా ధోరణి గురించి చెబుతూ 'టీంలో ప్రతి ఒక్కరూ శ్రమిస్తేనే మంచి అవుట్‌పుట్ వస్తుంది. అప్పుడే సినిమా పెద్ద హిట్ అవుతుంది. హీరో, హీరోయిన్ దర్శకుడు... ఇలా నటీనటులు మొదలుకొని ప్రతి టెక్నీషియన్ సినిమా కోసం ముందస్తుగా సన్నద్ధమయ్యేందుకు చాలా కష్టపడతారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ చాలా ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంత కష్టపడినా కొన్ని సార్లు అపజయం తప్పదు. అలాంటప్పుడు ఇంత కష్టపడినా ఇలా జరిగిందేంటి అని బాధపడకూడదు. కష్టాన్ని నమ్ముకొని ముందుకెళ్లాలి, అప్పుడే విజయాలు మన సొంతమవుతాయి' అని రష్మిక చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో ధనుష్, నాగార్జున మల్టీస్టారర్ 'కుబేర'లో కథానాయికగా నటిస్తున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. రష్మిక లుక్‌ను ఈ నెల 5న విడుదల చేస్తున్నట్లు యూనిట్ తెలిపింది. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

మా మధ్య అసూయ లేదు



తమిళ నటులు రజనీకాంత్, కమల్‌హాసన్ వెండితెరపై కలసి నటిస్తే చూడాలని కోరుకోని అభిమాని లేడంటే అతిశయోక్తి కాదు. ఈ నెల 12న విడుదలవుతున్న 'భారతీయుడు 2' ప్రమోషన్స్‌లో ఉన్న కమల్‌ను.. ఓ ఆంగ్ల మీడియా విలేఖరి 'ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత పాపులర్ నటులయిన మీ ఇద్దరూ కలసి నటించి ఎన్నో ఏళ్లు అవుతోంది. మళ్లీ మిమ్మల్ని ఒకే తెరపై చూసే అవకాశం ఉందా.. ఒకరి సినిమాల్లో ఒకరు కనిపించే ఆలోచనలు ఉన్నాయా?' అని ప్రశ్నించారు. దీనికి కమల్ సమాధానమిస్తూ 'మాది కొత్త కాంబినేషన్ అయితే కాదు. కెరీర్ కొత్తలో మేమిద్దరం ఎన్నో సినిమాల్లో కలసి నటించాం. ఆ సమయంలోనే ఇక కలసి ఒకే సినిమాలో కనిపించకూడదని నిర్ణయించుకున్నాం. మేం ఇద్దరం ఏ విషయంలో పోటీపడలేదు, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోలేదు. అప్పుడూ.. ఇప్పుడూ. ఎందుకంటే మేం ఇద్దరం ఒకే గురువు కె.బాలచందర్ దగ్గర శిక్షణ పొందాం. మా మధ్య అసూయకు తావు లేదు. ఒకరి ఎదుగుదలను ఇంకొకరం స్పోర్టివ్‌గా తీసుకుని ముందుకు సాగుతున్నాం. ఇదే మా మధ్య ఉన్న బలమైన అనుబంధానికి నిదర్శనం. మాకు 20 ఏళ్లు ఉన్నప్పటి నుంచే ఇలాంటి అవగాహనతో కెరీర్‌లో ముందుకు సాగుతున్నాం' అని రజనీతో ఉన్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. కాగా, కమల్,రజనీ కలసి దాదాపు 16 చిత్రాల్లో నటించారు. ఆఖరిగా, 1985లో తెరకెక్కిన అమితాబ్ బచ్చన్ చిత్రం 'గిరఫ్తార్'లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు.



రాజ్‌తరుణ్ మాస్ హీరోగా నిలబడతాడు

ఇంతవరకూ వినోదభరితమైన పాత్రలతో అందరినీ నవ్వించిన యువ కథానాయకుడు రాజ్ తరుణ్ ఇప్పుడు పవర్‌ఫుల్ యాక్షన్ చిత్రం 'తిరగబడరా సామీ' తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మాల్వీ మల్హోత్రా కథానాయికగా నటించారు. ఎ.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో మల్కాపురం శివకుమార్ నిర్మించారు. ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో రాజ్‌తరుణ్ మాట్లాడుతూ 'అందరం ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాం. ముఖ్యంగా డీవోపీ జవహర్‌రెడ్డి అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారు. సినిమాలో ఇంత యాక్షన్ పార్ట్ చేయడం నాకు కొత్త. అయినా దర్శకుడి ప్రోత్సాహంతో ఈజీగా చేశాను. ఇందులో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ కూడా బాగుంటాయి. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన నిర్మాత శివకుమార్‌కు నా ధన్యవాదాలు' అని చెప్పారు. 'నేను దర్శకత్వం వహించిన 'యజ్ఞం' చిత్రం ఇదే రోజున విడుదలై నా జీవితాన్ని కొత్త మలుపు తిప్పింది. అదే ఈ రోజున 'తిరగబడరా సామీ' ట్రైలర్ విడుదల కావడం ఆనందంగా ఉంది. రాజ్‌తరుణ్ ఈ సినిమాతో మాస్ హీరోగా నిలబడతాడు. నిర్మాత చాలా గ్రాండ్‌గా సినిమాని తీశారు. అందరినీ ఆకట్టుకొనే చిత్రమిది' అని చెప్పారు రవికుమార్. 'ఇందులో బాలకృష్ణ అభిమానిగా నటించా. చాలా బ్యూటిఫుల్ కథ ఇది. సినిమాలో ఓ ఫైట్ కూడా చేశా. ఈ చిత్రంతో తెలుగులో పరిచయం కావడం ఆనందంగా ఉంది' అన్నారు హీరోయిన్ మాల్వీ. నిర్మాత శివకుమార్ మాట్లాడుతూ 'రవికుమార్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఇందులో రాజ్‌తరుణ్ హీరోగా నటిస్తే బాగుంటుందని ఆయన్ని అడిగితే వెంటనే అంగీకరించారు. యాక్షన్ పాత్రలో ఆయన కొత్తగా కనిపిస్తారు. ప్రతి సినిమాతో నేను కొత్తవారిని పరిచయం చేస్తుంటాను. ఈ సినిమాతో హీరోయిన్ మాల్వీ పరిచయమవుతోంది. త్వరలో సినిమాను విడుదల చేస్తాం' అని చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/zzc1i8G
లో చదవండి.

విరాజి టైటిల్‌తో వరుణ్ సందేశ్



ఇటీవలే విడుదలైన 'నింద' చిత్రంతో హీరోగా చక్కటి విజయాన్ని సొంతం చేసుకున్నారు వరుణ్ సందేశ్. త్వరలో తన కొత్త చిత్రం 'విరాజి'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆద్యంత్ హర్ష దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎమ్ 3 మీడియా బేనర్‌పై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. మంగళవారం చిత్రబృందం టైటిల్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వరుణ్ సందేశ్ మాట్లాడుతూ "నింద' సక్సెస్ నాకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. హర్ష చెప్పిన కథ బాగా నచ్చింది. ఆయనకు మంచి భవిష్యత్ ఉంది. నా 17 ఏళ్ల కెరీర్‌లో చేయని ఒక డిఫరెంట్ మూవీ ఇది. ఇందులో నా పాత్ర సరికొత్తగా ఉంటుంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'త్వరలో ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తాం. 'విరాజి' వరుణ్ సందేశ్‌కు పేరు తెస్తుంది' అని చెప్పారు. నిర్మాత మాట్లాడుతూ "విరాజి' చిత్రంలో వరుణ్ సందేశ్‌ను కొత్త అవతారంలో చూపించబోతున్నాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఆగస్టు 2న విడుదల చేయాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఎబినేజర్ పాల్. సినిమాటోగ్రఫీ: జీవీ అజయ్‌కుమార్. ఎడిటర్: రామ్ తూము


భారతీయ సినిమాకు అవార్డుల పంట

సుచి తలాటి దర్శకత్వంలో బాలీవుడ్ నటి రిచా చద్దా, ఫయాజ్ అలీ నిర్మించిన 'గర్ల్స్ విల్ బి గర్ల్స్' చిత్రం రిలీజ్‌కు ముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం ఇప్పుడు మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ లాస్ ఏంజిల్స్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రాండ్ జ్యూరీ అవార్డును సాధించి చరిత్ర సృష్టించింది. ఈ సినిమా ఇప్పటికే రొమేనియాలోని ట్రాన్సిల్వేనియా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఫ్రాన్స్‌లోని బియారిట్జ్‌లోని ఫిల్మ్



ఫెస్టివల్స్‌లోనూ గ్రాండ్ జ్యూరీ అవార్డులను కైవసం చేసుకుంది. ఇలా వరుసగా మూడు గ్రాండ్ జ్యూరీ అవార్డులు సాధించి హ్యాట్రిక్ సాధించింది. ఈ సందర్భంగా నిర్మాతలు రిచా చద్దా, ఫయాజ్ అలీ మాట్లాడుతూ 'ఇలా ఒక నెలలోనే ఈ సినిమాకు మూడు గ్రాండ్ జ్యూరీ పురస్కారాలు దక్కడంతో చాలా ఆనందంగా ఉంది. ఇది మా కష్టానికి దక్కిన గౌరవం. మా హృదయాలకు చేరువైన ఈ సినిమా.. ఇంతటి ఘనమైన ప్రదర్శన చేస్తుండడం జీవితాంతం మర్చిపోలేని విషయం. ఒక నిర్మాతగా మొదటి సినిమాకే ఇంత ఖ్యాతి రావడం మా అదృష్టం' అని చెప్పారు. కాగా, 16 ఏళ్ల అమ్మాయి జీవితంలో జరిగే సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రీతి పాణిగ్రహి ప్రధాన పాత్రలో నటించారు.

షారుక్ ఖాన్‌కు అరుదైన గౌరవం



బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌కు అరుదైన గౌరవం లభించింది. స్విట్జర్లాండ్‌లోని లోకర్నో ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించే అక్కడి జ్యూరీ సభ్యులు.. షారుక్ ఖాన్‌ను ఈ ఏడాది జరిగే ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్కరించనున్నారు. షారుక్‌కు 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రకటించింది. అంతే కాకుండా.. ఆయన సినిమాల్లో క్లాసికల్ హిట్‌గా మిగిలిన 'దేవదాసు' సినిమాను కూడా ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో స్ర్కీనింగ్‌కు ఎంపిక చేసింది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 2003లో రిలీజైన ఈ సినిమా విమర్శకులు ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ అవార్డుకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో ప్రకటించిన ఈ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వాహకులు.. షారుక్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. 'షారుక్ లాంటి దిగ్గజ నటుడ్ని మా ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆహ్వానించాలనే కోరిక ఈ 77వ ఎడిషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో తీరింది. నిర్మాతగా, నటుడిగా భారతీయ సినిమా ఇండస్ట్రీపై తనదైన ముద్ర వేసిన ఆయన్ని సత్కరించడం మా గౌరవం'. కాగా, ఈ ఫిల్మ్ ఫెస్టివల్ స్విట్జర్లాండ్‌లో వచ్చే నెల 7 నుంచి 17వ తేదీ వరకు జరుగుతుంది. ఈ అవార్డును షారుక్ ఆగస్టు 10న అందుకోనున్నారు.

తహసీల్దార్ల తహతహ

● మాతృ జిల్లాలకు వచ్చేందుకు ఏపీఆర్ఎస్ఏ ద్వారా ప్రయత్నం
● రెవెన్యూ శాఖకి నివేదించిన సీసీఎల్ఏ

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడు మాతృ జిల్లాలకు వెళ్లిపోదామా నని తహసీల్దార్లు ఎదురు చూపులు చూస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసి దాదాపుగా నెల పూర్తి కావొస్తోన్నా ఇంకా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడకపోవడంతో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఆ సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ద్వారా రాష్ట్ర భూపరిపాలన ముఖ్య కమిషనర్‌కు వినతిపత్రం అందజేయించారు. అయితే తహసీల్దార్లను మాతృ జిల్లాలకు రిలీవింగ్ చేసే అధికారం సీసీఎల్ఏకి లేకపోవడంతో ఆయన రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి నివేదించారు. దీనిపై ఈ వారంలోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాలు భావిస్తున్నాయి.

సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడేళ్లకు పైగా కొనసాగుతున్న తహసీల్దార్లను వేరే జిల్లాలకు బదిలీ చేస్తారు. అలానే స్వంత రెవెన్యూ డివిజన్‌లోనూ కొనసాగించరు. ఆ మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పలువురు తహసీల్దార్లు ఎన్నికలకు ముందు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు బదిలీపై వెళ్లారు. అలానే ఆయా జిల్లాల నుంచి తహసీల్దార్లు ఇక్కడికి వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన రెండు వారాల్లోనే తహసీల్దార్లను రిలీవింగ్ చేయాల్సిందిగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందేవి. అయితే ఈ దఫా నెల దాటినా అటు ప్రభుత్వం, ఇటు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి తహసీల్దార్లను రిలీవింగ్ చేయాల్సిందిగా ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. దీంతో వారంతా రిలీవింగ్ ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తూ అయిష్టంగా విధుల్లో కొనసాగుతున్నారు. కాగా కొంతమంది తహసీల్దార్లు సెలవులోకి వెళ్లి స్వంత జిల్లాలో కీలక పోస్టింగ్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేల ద్వారా సిఫార్సు లేఖలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. సీసీఎల్ఏ నుంచి రెవెన్యూ శాఖకి లేఖ వెళ్లిన దృష్ట్యా రిలీవింగ్ ఆర్డర్స్ ఈ వారాంతంలో రావొచ్చని అంతా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో పది రోజుల్లో రెవెన్యూ శాఖ లో బదిలీల సందడి ఉందన్న అభిప్రాయాన్ని ఆ శాఖ ఉద్యోగులు చెబుతున్నారు.

4న తెనాలి ఐటిఐలో క్యాంపస్ సెలక్షన్స్

తెనాలి అర్బన్, జూలై 2: తెనాలి ఐటీఐలో ఈ నెల 4న ప్రాంగణ ఎంపికలు జరుగుతాయని ప్రిన్సిపల్ రావి చినవెంకటేశ్వర్లు తెలిపారు. 22 కంపెనీలు ఈ ఎంపికల కార్యక్రమంలో పాల్గొంటాయని, ఐటీఐ చదివిన విద్యార్థులు హాజరు కావాలని, ఐటీఐ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులంతా డ్రైవ్‌లో పాల్గొనాలని తెలిపారు.

లోకేశ్ కృషితో యువతకు ఉపాధి

ఇంటర్ అర్హతతోనే సాఫ్ట్‌వేర్ జాబ్‌లు.. ● టెక్‌బీ ప్రోగ్రామ్‌తో ముందుకొచ్చిన హెచ్‌సీఎల్



మంగళగిరి, జూలై 2: గెలిచాం.. ఇక ఐదేళ్లు అధికారం అనుభవించవచ్చు. ప్రజలకు ఇచ్చిన హామీలు.. వారి సమస్యలు పట్టించుకోలేనంత బిజీలో నేతలు ఉంటారు. పదవి అంటే బాధ్యతని.. దానిని నిబద్ధతతో నిర్వర్తించి ప్రజలకు మంచి చేద్దామనే నాయకులే కరువయ్యారు. అయితే రాజకీయం అంటే సేవ.. పదవి అంటే ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం అని నారా లోకేశ్ నిరూపిస్తున్నారు. గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. చిల్లర ఉద్యోగాల పేరుతో చదువుకున్న యువత ఆశలను చిదిమేసింది. దీంతో రాష్ట్రంలో లక్షలాదిమంది యువత నైరాశ్యంతో వ్యసనాలకు లోనై తమ జీవితాలనే నాశనం చేసుకునే దీనస్థితికి వచ్చేశారు. ఈ పరిస్థితులను గమనించిన లోకేశ్ యువత భవిష్యత్తును కాపాడాలనే సదాశయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెద్దఎత్తున కల్పించేందుకు కసరత్తులను ఆరంభించారు. అమరావతి, మంగళగిరి ప్రాంతాలను ఐటీ హబ్‌లుగా తయారుచేసి ఈ ప్రాంతంలో వేలాదిమందికి మంచి ఉద్యోగవకాశాలను కల్పించాలన్న దీర్ఘకాల ప్రణాళికతో లోకేశ్ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఉన్నంతలో ఎక్కువమందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా లోకేశ్ తన కార్యాచరణను చేపట్టారు. పెద్దపెద్ద చదువులతో పాటు చిన్నచిన్న చదువులు అభ్యసించిన వారికి కూడా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో లోకేశ్ హెచ్‌సీఎల్ కంపెనీ సహకారాన్ని అర్థించారు. దీంతో ఆ సంస్థ కొందరు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ముందుకొచ్చింది. 2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియేట్ ఒకేషనల్, సీఈసీ, హెచ్ఈసీ, బైపీసీలలో 75శాతం మార్కులను సాధించి మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్స్‌ను కలిగి ఉన్న యువతకు తమ సంస్థలో మంచి అవకాశాలను కల్పించేందుకు హెచ్‌సీఎల్ ముందుకొచ్చింది. అంటే వీరికి ఇంటర్ తర్వాత ఏడాదిపాటు శిక్షణ ఇప్పించి డిజిటల్ సపోర్టుతో తమ సంస్థలోనే ఉద్యోగ అవకాశాలను కల్పించబోతుంది. ఇందుకోసం ఆ సంస్థ టెక్-బీ అనే సరికొత్త ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ఈ టెక్‌బీ ప్రోగ్రామ్ ద్వారా తమ సంస్థలో ఉద్యోగవకాశాలను పొందిన యువతీ యువకులు ఉద్యోగాలను కొనసాగిస్తూనే వివిధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కూడా సహకారాన్ని అందిస్తుంది.

ఎంపిక ప్రక్రియ ఇలా..

హెచ్‌సీఎల్ టెక్ బీ ప్రోగ్రామ్ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలనుకునే యువత ఇంటర్‌లో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణతను సాధించాలి. వీరు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్స్ డాట్ హెచ్‌సీఎల్‌టెక్‌బీడాట్ కామ్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అపుడు ఆ సంస్థ దరఖాస్తుదారులకు కెరియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌నిర్వహిస్తుంది. ఈ టెస్ట్‌లో ప్రతిభ చూపిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తుంది. ఆ తర్వాత ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు కమ్యూనికేషన్ టెస్ట్‌ను చేపడుతుంది. ఈ మూడు ప్రక్రియల్లో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాన్ని అందజేస్తారు. వారికి ఏడాదిపాటు శిక్షణ ఇచ్చి తమ సంస్థలలో పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించుకుంటారు. మధురై, చెన్నైలోని హెచ్‌సీఎల్ సంస్థలో ఏడాదిపాటు శిక్షణను ఇప్పిస్తారు. శిక్షణకాలంలోని తొలి మూడు నెలలపాటు క్లాస్‌రూమ్ ట్రైనింగ్ ఉంటుంది. తర్వాత తొమ్మిది నెలలు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఇంటర్న్‌షిప్ కాలంలో అభ్యర్థికి నెలకు రూ.పది వేలు స్టైఫండ్‌గా చెల్లిస్తారు. ఇంటర్న్‌షిప్ అనంతరం పూర్తిస్థాయి ఉద్యోగిగా ఎంపికైన వారికి ప్రారంభ వార్షిక వేతనం రూ.1.70 లక్షలుగా ఉంటుంది. ఆ తర్వాత వారి పనితీరు ఆధారంగా ఏటా వేతన పెంపు (ఇంక్రిమెంట్) ఉంటుంది. ఇలా హెచ్‌సీఎల్‌లో ఉద్యోగాలు చేస్తూనే శస్త్ర, అమిటీ, కేఎల్ యూనివర్శిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలను కూడా హెచ్‌సీఎల్ కల్పిస్తుంది. వివరాలకు 8367608888, 9553910733 లేదా 9642973350, 7780323850, 7780754278 నెంబర్లలో సంప్రదించవచ్చు. లేదంటే మంగళగిరిలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో సంప్రదించవచ్చని మంగళగిరి టీడీపీ నేతలు తెలిపారు.

వీఆర్‌కు తుళ్లూరు సీఐ శ్రీనివాసరావు..?

● వైసీపీతో అంటకాగి టీడీపీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేసిన సీఐ
● రాజధానిలో కీలక పోస్టింగ్ పై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం
● సీఐపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ఎమ్మెల్యే
● రగడ అధిష్ఠానం దృష్టికి వెళ్లడంతో పునరాలోచనలో ఉన్నతాధికారులు

గుంటూరు, జూలై 2: తుళ్లూరు సీఐ మాతంగి శ్రీనివాసరావును వీఆర్‌కు పంపినట్లు తెలిసింది. సీఐల పోస్టింగ్స్ విషయంపై టీడీపీ అధిష్ఠానం విధానపరమైన నిర్ణయం తీసుకునేందుకు కసరత్తు జరుగుతున్న తరుణంలో హడావిడిగా తుళ్లూరు సీఐగా గత శనివారం మాతంగి శ్రీనివాసరావు ఉత్తర్వులు తెచ్చుకున్నారు. పైగా అప్పటికప్పుడు ఆయన విధుల్లో చేరారు. దీంతో పార్టీ శ్రేణుల్లో నెలకొన్న అయోమయం నేపథ్యంలో ఆదివారం ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో ఇదేంటిలా.. శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆంధ్రజ్యోతి కథనం టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. మాతంగి శ్రీనివాసరావుకు తుళ్లూరు సీఐగా పోస్టింగ్ ఇవ్వడంపై సోషల్ మీడియాలో పార్టీ కార్యకర్తలు విమర్శలు గుప్పించారు. మరోవైపు శ్రీనివాసరావుకు గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుసుకున్న కొండేపి టీడీపీ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఏకంగా వారు టీడీపీ నేతలకు ఫోన్ చేసి తమను శ్రీనివాసరావు ఇబ్బందులకు గురి చేసిన విషయంపై ఫిర్యాదు చేశారు. అంతేగాక రేపల్లె పరిధిలోని ఆయన స్వగ్రామంలో శ్రీనివాసరావు వైసీపీ నాయకుడిగా చలామణి అవుతూ తన ఫొటోతో గతంలో సీఎం జగన్, వైసీపీ నాయకులతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సోదరుడు రవిబాబును గ్రామం నుంచి వైసీపీ తరఫున సర్పంచ్‌గా పోటీలో నిలబెట్టి గెలిపించడం వెనుక శ్రీనివాసరావు కీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయాలన్నీ ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడంతో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఎమ్మెల్యే సిఫార్సు చేశారనే సాకుతో హడావుడిగా కనీసం ట్రాక్ రికార్డు పరిశీలించకుండా శ్రీనివాసరావుకు తుళ్లూరు సీఐగా పోస్టింగ్ ఇవ్వడం పోలీసు వర్గాల్లో కూడా చర్చనీయాంశమైంది. మూడు రోజులుగా ఈ వ్యవహారం తీవ్ర వివాదాస్పదం కావడంతో టీడీపీ అధిష్ఠానం దృష్టికి వెళ్లింది. దీంతో శ్రీనివాసరావుకు పోస్టింగ్ ఇచ్చిన ఉన్నతాధికారులు కూడా పునరాలోచనలో పడ్డారు. టీడీపీ శ్రేణులను మనస్థాపానికి గురి చేసేలా తీసుకున్న ఈ నిర్ణయంపై ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. దీనిలో భాగానే సీఐ శ్రీనివాసరావును వీఆర్‌కు పంపాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఆయనకు మౌఖిక ఆదేశాలు వెళ్లాయి. అధికారికంగా వీఆర్ ఆదేశాలు రావాల్సి ఉంది. మాతంగి శ్రీనివాసరావును వీఆర్‌కు పంపడం ద్వారా ఈ వివాదానికి తెరదించాలని టీడీపీ అధిష్ఠానంతో పాటు పోలీసు ఉన్నతాధికారులు కూడా నిర్ణయానికి వచ్చారని తెలిసింది.

పోస్టింగ్‌ల వేటలో పలువురు..

జిల్లాలో ఇప్పటికే గతంలో వైసీపీతో అంట కాగి, ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన అనేకమంది సీఐలు పోస్టింగ్స్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్తగా ఏదో పార్టీ నుంచి ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిన నేతలను, కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారిని ప్రసన్నం చేసుకుని పెద్ద మొత్తంలో వారికి డబ్బు ముట్టజెప్పి అయినా పోస్టింగ్ తెచ్చుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం సీఐల పోస్టింగ్స్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

అక్రమంగా విత్తనాలు దిగుమతి

కరీంనగర్ నుంచి తెప్పించిన వైసీపీ నేత అధికారుల ప్రశ్నలతో పురుగుమందు తాగిన నేత కుమారుడు



లారీలో వరి విత్తనాల బ్యాగులు

పెదకాకాని, జూలై 2: అనుమతి లేకుండా వైసీపీ నాయకుడు కరీంనగర్ నుంచి మండల పరిధిలోని వెంకటకృష్ణాపురం గ్రామానికి వరి విత్తనాలను అక్రమంగా దిగుమతి చేశారు. వెంకటకృష్ణాపురం గ్రామానికి చెందిన వైసీపీ నేత, పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ అమ్మిశెట్టి శివశంకర్‌రావుకు చెందిన గోదాంలో వరి విత్తనాల బ్యాగులను ఉంచారు. లారీలో విత్తనాలు గ్రామానికి తీసుకురావడంపై గ్రామస్తులు మంగళవారం వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో విజిలెన్స్ ఏవో రమణరావు సిబ్బందితో గోదాంలో ఉన్న విత్తనాల బ్యాగులను పరిశీలించారు. అక్కడున్న వారిని విచారించారు. ఈ విషయం తెలిసిన శివశంకర్‌రావు కుమారుడు అమ్మిశెట్టి సాంబశివరావు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. బాధితుడ్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రి తరలించారు. విత్తనాలను, లారీని వ్యవసాయ, పోలీస్ అధికారులకు స్వాధీనపరిచినట్లు విజిలెన్స్ ఏవో రమణారావు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

గంజాయి విక్రేతల అరెస్టు



నిందితుల వివరాలను తెలుపుతున్న డీఎస్పీ రమేష్

తెనాలి, మారీసుపేట, జూలై 2: గంజాయిని విక్రయిస్తున్న ఆరుగుర్ని అరెస్టు చేసినట్లు డీఎస్పీ రమేష్ తెలిపారు. మంగళవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయిని, నిందితుల వివరాలను డీఎస్పీ ప్రకటించారు. స్థానికి చెంచుపేటలోని ఉడాపార్క్ లో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో సీఐ రమేష్‌బాబు తన సిబ్బందితో దాడి చేసి అంగిరేకుల గంగాధరరావు, పల్లెకొండ దుర్గాప్రసాద్, గడ్డం ప్రసాద్, షేక్ సైఫా, అరవపల్లి భువనేశ్వర్, జనవరపు తేజలను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. జల్సాలకు అలవా టుపడిన వారు ముఠాగా ఏర్పడి విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి వద్ద 1.1 కేజీల గంజాయిని రూ.22 వేలకు కొనుగోలు చేశారు. వాటిని తెనాలిలో చిన్న, చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తున్నారు. వీరి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేరు. వీరిలో ఐదుగురు పట్టణంలోని పలు పోలీసుస్టేషన్లలో పలు కేసుల్లో నిందుతులని డీఎస్పీ తెలపారు. నిందుతులను పట్టుకున్న సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ ప్రకాశరావు, ఏఎస్ఐ హైదర్ అలి, పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

40,073 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 41,720 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 40,073 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డులో 18,108 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఇలా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8500	16000	334	8500	15500
నెంబరు. 5	9000	14000	273	--	--
273	10700	15000	341	10800	16000
341	8000	17000	4884	12000	12000
4884	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19500	తేజ	9000	19200
బ్యాడిగి	9000	15500	బ్యాడిగి	9500	14500
దేవనూరుడీలక్స్	9500	15500	దేవనూరుడీలక్స్	10000	10000
తెల్లకాయలు	4500	12500	తెల్లకాయలు	6000	12000

కార్పొరేషన్ స్థలం కబ్జాకు యత్నం

ఇద్దరిపై పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

గుంటూరు, జూలై 2: పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణనగర్ రెండో లైన్‌లోని కార్పొరేషన్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించారు. న్యాయవాది చల్లా శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ అనే ఇద్దరు మంగళవారం కార్పొరేషన్ స్థలం ప్రహరీ గోడను కూల్చి అందులోని చెట్లను తొలగించారు. కార్పొరేషన్ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకున్న వార్డు ప్లానింగ్ సెక్రటరి శివసాయితేజ పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు భూకబ్జా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా న్యాయవాది చల్లా శ్రీనివాసరావుపై గతంలోనూ ఇదే తరహాలో పలు కేసులు నమోదవడం గమనార్హం.

మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డికి దిగువ కోర్టులో చుక్కెదురు

నరసరావుపేట లీగల్, జూలై 2 : నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై మే 13వ తేదీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలకు సంబంధించి నమోదైన కేసులో స్థానిక అదనపు జిల్లా కోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ కోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇటీవల గోపిరెడ్డి అక్రమాల పై పోలీసు ఉన్నతాధికారులకు బాధితులు మూడు ఫిర్యాదులు చేశారు.

మంగళగిరి సచివాలయ రెవెన్యూ సెక్రెటరీపై చర్యలు

● కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మంగళగిరి సచివాలయ వార్డు రెవెన్యూ సెక్రెటరీ(డబ్ల్యూఎస్ నెంబరు. 14) కే శ్రీనివాసరావుపై శాఖాపరమైన చర్యలకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే ఆయనపై అభియోగాలు నమోదు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పింఛన్లను వార్డు పరిధిలోని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయగా శ్రీనివాసరావు వాటిని పాటించలేదు. తద్వారా జిల్లా యంత్రాంగానికి తీవ్ర అసౌకర్యాన్ని కలిగించారు. ఆయనపై నమోదు చేసిన అభియోగాలకు 10 రోజులలో సంజాయిషీ ఇవ్వాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రెండు రైళ్ల తాత్కాలిక రద్దు

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ మెయిన్‌టెనెన్స్ వర్కులు కారణంగా రెండు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు గుంటూరు రైల్వే డీఆర్ఎం రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు. 17329 హుబ్లీ - విజయవాడ రైలు ఈ నెల 15 నుంచి 31వ తేదీ వరకు, నెంబరు. 17330 విజయవాడ - హుబ్లీ రైలు ఈ నెల 16 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కాగా నెంబరు. 17282 నరసపూర్ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 31వ తేదీ వరకు విజయవాడ వరకే నడపడం జరుగుతుందన్నారు. నెంబరు. 17281 గుంటూరు - నరసపూర్ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 31వ తేదీ వరకు విజయవాడ నుంచి నరసపూర్‌కు నడుపుతామన్నారు. ఈ రైలుని గుంటూరు - విజయవాడ మధ్యన పాక్షికంగా రద్దు చేశామన్నారు.

మగ పిల్లలపై ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

కారంపూడి, జూలై 2: కారంపూడి మండలం పెదకొదమగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ప్రధానోపాధ్యాయుడుకి ఫిర్యాదు చేశారు. గ్రామస్తులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు దాడికి పాల్పడడంతో అక్కడున్న ఉపాధ్యాయులు సర్దిచెప్పి శాంతిపజేశారు. ఉపాధ్యాయుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు తదితరులతో కలిసి వచ్చి హెచ్ఎంతో ఉపాధ్యాయుడు వెకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులతో జరుగుతున్న సమావేశానికి కీచక ఉపాధ్యాయుడిని పిలిపించి పూర్తి స్థాయిలో మందలించారు. మరలా ఇటువంటి ఫిర్యాదులు అందితే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడే ఇటువంటి కీచక చర్యలు చేపట్టడం పిల్లల భవిష్యత్‌కు మంచిది కాదని సమావేశంలో తెలిపారు.

పార్లమెంట్‌లో బాపట్ల ఎంపీ తెన్నేటి తొలి ప్రసంగం

బాపట్ల, జూలై 2 : పార్లమెంట్ సమావేశాలలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మంగళవారం తొలి ప్రసంగం చేశారు. ముందుగా రాష్ట్రపతికి ధన్యవాదం తెలుపు తీర్మానంలో పాల్గొన్నారు. రాజ్యాంగసభ ద్వారా అంబేద్కర్ లీడర్‌షిప్‌లో రాజ్యాంగాన్ని రూపొందించుకొని తద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకెళుతున్నామని తెలిపారు. ఎన్డీయేకూటమిలో నారా చంద్రబాబునాయుడు దార్శనికతలో బాపట్లపార్లమెంట్ సభ్యునిగా బాపట్ల ప్రజల తరుపున తనవాణిని తెలియజేయటం గొప్ప బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మారుమూల గ్రామానికి సైతం అందేలా ఎన్నో గొప్ప పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు పరిచిన విధానం తెలుపుతూ 2029 నాటికి భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో మొదటి మూడు స్థానాలలో నిలిపేందుకు ధృడమైన వ్యూహాత్మక ప్రణాళికను అమలు పరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 77శాతం ప్రజలకు కుళాయి ద్వారా నీటిని అందించామని తెలిపారు. వసుధైక కుటుంబ స్ఫూర్తితో 2029 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేస్తామని తెలిపారు. అలాగే జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్ ద్వారా గత 8ఏళ్ళల్లో సుమారు 1.4 కోట్లమంది నైపుణ్యతను పొందారని తద్వారా మానవ మూలధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకొనటకు వీలుకలుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు దార్శనికతతో స్కిల్‌సెన్సెస్ 2024ను ప్రారంభించి యువత, మహిళలలో నవకల్పనలు, కృత్రిమమేధా, మెషన్‌లెర్నింగ్, ఆటోమేషన్, ఫిన్‌టెక్, డీప్‌డేట ఎనలిటిక్స్ వంటి అనేక అంశాలలో విప్లవాత్మక మార్పుకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు.

మల్లేశ్వరుడిదే రూ.5 కోట్ల స్థలం

1000 గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

పెదకాకాని, జూలై 2: పద్దెనిమిదేళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటంతో రూ.5 కోట్ల ఆస్తి పెదకాకాని మల్లేశ్వరస్వామి సొంతమైంది. పెదకాకాని ఆలయం ఎదుట సుమారు 1000 గజాల స్థలం ఉంది. ఇందులో గతంలో గుంటూరు కొత్తపేటకు చెందిన భక్తులు ఆర్యవైశ్య సత్రం నిర్మించి మల్లేశ్వరస్వామి వారి ఆలయానికి ఇచ్చారు. ఈ సత్రంలోకి కొందరు 18 ఏళ్ల క్రితం ప్రవేశించి ఆక్రమించారు. తమ సొంతమని, వారు తప్పుడు కాగితాలు పుట్టించారు. దీనిపై పెదకాకాని దేవస్థానం అధికారులు అప్పట్లో ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టు వెళ్లగా ఈ ఆస్తి ఆలయానికే చెందుతుందని 2011లో తీర్పు వెలువడింది. దీనిని సవాల్ చేస్తూ ఆక్రమణదారులు హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ పోరాటం అనంతరం దేవస్థానం ఆర్యవైశ్య సత్రం ఆలయానికి చెందుతుందని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ ప్రకారం ఆలయ ఈవో, డీసీ శ్రీరామ వరప్రసాద్ మంగళవారం ఆర్యవైశ్య సత్రాన్ని స్వాధీన పరుచుకున్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రిజర్వు ధర: రూ. 25,00,000/-

రిజర్వు ధర: రూ. 28,00,000/-

వేలం వివరాలు

05-08-2024

ప్రదేశం: కుంబకోణం, తేది: 24-05-2024 అధీకృత అధికారి

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ గుంటూరులోని అడ్వకేట్ ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ఫోన్ : 93469 83822
RK-1237

➡ ప్రముఖ కంపెనీకి కారు డ్రైవర్ కావలెను. కనీసం 10 సం.ల అనుభవం కలిగి హై ఎండ కారు నడపగల డ్రైవర్ కావలెను. గుంటూరు. సంప్ర॥ 9133399258, 83410 47069
SJA-119

➡ శేషు గ్రూప్ బయోటీజిల్ ఇండస్ట్రీ నందు అకౌంటెంట్‌గా పనిచేయుటకు (టాలీ వచ్చిన వారు) కావలెను. జీతం : 20,000/- మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం : 15,000/-. సంప్ర॥ 8886736464.
AJG-184617

➡ మంగళగిరి హైవే నందు గల హోటల్ మరియు లాడ్జిలో రిసెప్షన్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. భోజనం + వసతి సౌకర్యం కలదు. సెల్ : 9966846756, 7801062777.
AJG-191198

➡ వార్డెన్ కావలెను. 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను చదివిస్తూ వారి బాగోగులు చూడుటకు వార్డెన్ కావలెను. అన్ని వసతులతో కూడిన జీతం. శ్రీ రాఘవేంద్ర విద్యాసంస్థలు, కరిచేడు, ప్రకాశం జిల్లా. 9490327336
AJO-190344

➡ ప్రభావతి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9849230580, అడ్రస్ : 1/4,రామన్నపేట, కొరిటెపాడు, గుంటూరు.
RK-1233

➡ గుంటూరు సిటీలోని గోరంట్ల లోని విద్యాసంస్థల నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. డ్యూటీ : 12 గం॥లు, జీతం : 10,000/- + భోజనం కలదు. గుంటూరు సిటీలోనివారికి ప్రాధాన్యత. Ph : 6304407938
RK-1218

EDUCATION

➡ Join BSc Comp Sci Learn Python, join BSc Electronics learn Basics of CMOS VLSI in first 2 sems free, Limited seats, PLNM Degree College, Opp. ANU, 9177408565
AJG-191469

➡ Join BCom Comp App Learn Tally, BA Economics or His story or Special English learn MS Office in first 2 sems free, Limited seats, PLNM Degree College, Opp. ANU, 9177408565
AJG-191470

➡ B.Sc., డిజిటల్ ఫోరెన్సిక్స్ & సైబర్ సెక్యూరిటీ / AI & ML / డేటా అనలిటిక్స్ - 3 సం.ల కోర్సులు. అర్హత : ఇంటర్ Bi.PC / MPC. UGC & కృష్ణా యూనివర్సిటీ గుర్తింపు. ఇంటర్ మార్కుల ఆధారంగా డైరెక్ట్ అడ్మిషన్. అన్ని ప్రభుత్వ ఉద్యోగార్హత. అడ్మిషన్లకై సంప్ర. ఆంధ్రలయోల కాలేజ్, విజయవాడ. సెల్ : 77999 34688, 99125 67659
AJB-194716

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194774

వరుడు కావలెను

➡ బలిజ / రెండో పెళ్లి / 38 / 5"3 / M.sc / గవర్నమెంట్ ఎంప్లాయ్ / అందమైన వధువు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్లి సంబంధాల కొరకు సంప్రదించండి. కోట రవినాయుడు, మధువర్షిణి మ్యారేజెస్. సెల్ : 93921 92183
AJO-183940

PLOT FOR SALE

➡ అమరావతి రోడ్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (Lam) ఎదురు వేగంగా నిర్మాణము జరుగుచున్న Villas / Open Plots వెంచర్‌లో E/W ఫేసింగ్ Plots అమ్మకానికి కలవు. సంప్ర॥ 63097 63997.
RK-1220

FLAT FOR SALE

➡ గుంటూరు సిటీ, అమరావతి రోడ్‌కు దగ్గరలో వారాహి ఇన్‌ఫ్రా "నంది హోమ్స్" లో 3X విల్లాస్ మరియు సత్తెనపల్లిలో "షణ్ముఖ రాయల్" గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో అపార్ట్‌మెంట్స్, విల్లాస్ & డూప్లెక్స్ హౌసెస్ అమ్మకమునకు కలవు. ఫుల్ ఫినిష్డ్, రెడీ టు ఆక్యుపై. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. AP RERA NO. P07150120231. సంప్ర. 97016 89312
AJG-89

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

పల్నాడు వార్తలు

మాచర్ల ◆గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుమారస్వామి



పిడుగురాళ్ల, జూలై 2: పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరానికి అధ్యక్ష, కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా కె.కుమారస్వామి, ఉపాధ్యక్షురాలిగా పి భవాని, సెక్రటరీగా కె.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా పి మాణిక్యం, కోశాధికారిగా ఎం లోకేశ్వరి, లైబ్రేరియన్‌గా ఎస్‌వీ కోటేశ్వరరావు, మహిళా ప్రతినిధిగా పి.నవ్యలను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ న్యాయవాది డి.చెన్నయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు రెడ్డి సాంబశివరావు, కె.కాశీవిశ్వనాథం, డి.చెన్నయ్య వి.కోటేశ్వరరావు, పి.మరియన్న, రూత్ బనియన్, కె.జాలారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి పింఛన్ల పంపిణీ

● గురజాలలో 100 శాతం పూర్తి



జానపాడులో పింఛన్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, అధికారులు

పిడుగురాళ్ల, జూలై 2: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌తో పాటు ప్రతి పింఛన్‌దారుడికి రూ.7వేలు ఇంటివద్దకు వెళ్లి టీడీపీ నాయకులు, అధికారులు అందజేస్తున్నారు. సోమవారం రాత్రికే 95 శాతంకు పైగా పింఛన్ల పంపిణీ పూర్తికాగా, మంగళవారం గురజాల నియోజకవర్గంలో మిగిలిన పింఛన్‌దారుల ఇంటివద్దకు వెళ్లి నగదు అందజేశారు. జానపాడులో టీడీపీ నాయకులు, అధికారులు మంగళవారం తెల్లవారుజామున కూడా ఇంటివద్దకే వెళ్లి పింఛన్లను అందజేశారు. గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం మండలాల పరిధిలో మంగళవారం సాయంత్రానికి నూరుశాతం పింఛన్లను పూర్తిచేసినట్లు ఆయా మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తెలిపారు.

దివ్యాంగురాలికి రూ.15 వేల పింఛన్ పంపిణీ



తురకపాలెంలో వికలాంగురాలికి రూ.15వేల పింఛన్ అందజేస్తున్న టీడీపీ నాయకులు, అధికారులు

మాచవరం, జూలై 2: మండలంలోని గంగిరెడ్డిపాలెంలో దివ్యాంగురాలికి ప్రభుత్వం మంజూరుచేసిన రూ.15వేల పింఛన్‌ను మంగళవారం అందజేశారు. గతంలో కేవలం రూ.5వేలు పింఛన్ మాత్రమే వచ్చేది. చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీమేరకు రూ.15వేల పింఛన్ మంజూరైంది. గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన షేక్ హసన్ కుమార్తె షేక్ అస్మిత పూర్తిగా దివ్యాంగురాలు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15వేల పింఛన్‌ను మంజూరుచేశారని గ్రామ టీడీపీ నాయకులు షేక్ మాబువలి, మండల తెలుగు యువత అధ్యక్షుడు షేక్ హసన్‌వలి తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణ, టీడీపీ నాయకులు దరియావలి, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధునికి పింఛన్ అందజేత

మాచవరం, జూలై 2: మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మదిర శివయ్య అనారోగ్యంతో గుంటూరులోని కాటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పింఛన్ అందజేసేందుకు మంగళవారం చివరిరోజు కావడంతో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజులు కాటూరు ఆసుపత్రికి వెళ్లి శివయ్యకు పింఛన్ అందజేశారు.

భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

నకరికల్లు, జూలై 2: భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నకరికల్లులో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. నకరికల్లు ఇందిరమ్మకాలనీలో ఉంటున్న కొత్తపల్లి పీరయ్యకు తాడేపల్లి సమీపాన గల డోలాస్‌నగర్‌కు చెందిన గ్లోరీతో 2011లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు సంతానం. ఆడపిల్లలు పుట్టినప్పటి నుంచి భర్త పీరయ్య ఆడపిల్లలు పుట్టారు, నువ్వు నాకు వద్దంటూ ఆమెను వేధించటం ప్రారంభించాడు. ఆమె మరెవ్వరితో మాట్లాడినా ఒప్పుకొనేవాడు కాదు, పనికి వెళ్ళే విషయమై ఇంటి దగ్గరలోని మరియమ్మతో గ్లోరీ మాట్లాడుతుండగా ఆమెతో ఏం మాట్లాడుతున్నావంటూ పీరయ్య గ్లోరీపై దాడి చేశాడు. ఆ మరునాడు కూడా నువ్వుచస్తే నా బతుకు బాగుంటుందని తిడుతూ మరోసారి దాడి చేశాడు. సహనం నశించిన గ్లోరీ గత నెల 26వ తేదీ ఎలుకల మందు పేస్టును కొనుక్కొని థమ్సప్‌లో కలుపుకొని తాగింది. ఇది గమనించిన ఆమె కుమార్తె ఇరుగుపొరుగు వారికి తెలియజేయటంతో నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించటంతో జూన్ 30వ తేదీ జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతున్న గ్లోరీ జూలై 1వ తేదీ మృతిచెందింది. బాధితురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు నకరికల్లు ఎస్‌ఐ కే నాగేంద్రరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యరపతినేనిని కలిసిన ఆశ వర్కర్లు



ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు వినతపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

పిడుగురాళ్ల, జూలై 2: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును మంగళవారం పిడుగురాళ్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు కలిశారు. నూతన ప్రభుత్వంలో ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ప్రజలకు వైద్యపరంగా మెరుగైన సేవలు అందించడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యదర్శి శ్రీనివాసరావు, అక్కమ్మ, జానీబేగం, ఈశ్వరమ్మ, నాగేంద్రం, వెంకటలక్ష్మీ, కరీం, అనంతలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ముందున్న ఆక్రమణలను తొలగించాలి

సత్తెనపల్లి, జూలై 2: పట్టణంలోని తాలూకా సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్ ముందు ఉన్న ఆక్రమణలను తొలగించాలని 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ పూర్తిగా కన్పించకుండా ఆక్రమణలు ఉన్నాయన్నారు. ఆక్రమణలను తొలగించి అన్న క్యాంటీన్‌ను పూర్తి వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ పేరును డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్‌గా మార్చాలన్నారు. అన్న క్యాంటీన్ అభివృద్ధికి తాను పూర్తిగా సహకరిస్తానని, దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తానని సుమన్ పేర్కొన్నారు.

పింఛన్‌ల అవకతవకలపై విచారణ జరిపించాలి

సత్తెనపల్లి, జూలై 2: సత్తెనపల్లి నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సామాజిక పింఛన్‌ల అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త నరిచేటి వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాజకీయ జోక్యంతో వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హులు అనేకమంది పింఛన్‌లు పొందుతున్నారన్నారు. వీటిపై విచారణ జరిపించాలని, అనర్హులను తొలగించాలని ఆయన కోరారు. నూతన కూటమి ప్రభుత్వం పింఛన్‌లను పెంపుదల చేసి పేదలకు ఆర్థిక భరోసా కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వాగ్దానాలను అమలుచేసిన ఘనత చంద్రబాబుదే

బెల్లంకొండ, జూలై 2: ఎన్నికల ముందు పింఛన్‌లు పెంచి మూడు నెలలకు ఒక్కొక్క వెయ్యిచొప్పున రూ.7వేలను ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం చంద్రాజుపాలెంలో వృద్ధాప్య పింఛన్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నాయకత్వంలో బెల్లంకొండ మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, లక్ష్మయ్య, శ్రీనివాసరావు, వెంకయ్య, వెంకటేశ్వర్లు, శివ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం



కొక్కల్ల పూర్ణఅగస్త్య (ఫైల్)

పిడుగురాళ్ల, జూలై 2: పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ ప్రాంతంలో నివాసముండే కొక్కల్ల పూర్ణ అగస్త్య సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని తండ్రి రామాంజనేయులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చదువు మధ్యలో ఆపివేసి ప్రస్తుతం ఇంటివద్దనే వుంటున్న పూర్ణ అగస్త్య సోమవారం మధ్యాహ్న సమయంలో ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నియోజకవర్గ ప్రజలు నన్నెప్పుడూ ఎమ్మెల్యేగానే చూశారు

● సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని



సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని

గురజాలటౌన్, జూలై 2: గురజాల నియోజకవర్గంలో 30 ఏళ్లుగా ఏడుసార్లు ఒకే పార్టీ తరపున పోటీచేసి గెలిచినా, ఓడినా నియోజకవర్గ ప్రజలు తనను ఎప్పుడూ ఎమ్మెల్యేగానే చూశారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉద్వేగంగా అన్నారు. మంగళవారం పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో 151 సీట్లు సాధించిన వైసీపీప్రభుత్వం అహంకార ధోరణికి పోయిందని, అందుకే 2024లో గుణపాఠం చెప్పి కూటమికి భారీ మెజార్టీ అందించారన్నారు. గురజాల నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కూటమినేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. మాజీ ఎమ్మెల్సీ జంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కూటమి నేతలను అనేక రకాలుగా ఇబ్బందిపెట్టారని, గురజాల నియోజకవర్గంలో దాడులు పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో యరపతినేని తనయుడు సాయినిఖిల్, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, జనసేన సమన్వయకర్త కటికం అంకారావు, కౌన్సిలర్లు నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీను, కొట్టే శ్రీను, శరమాళ్ల హనుమంతురావు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి హనుమంతురావు, జనసేన నాయకులు బడిదెల శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు, ఏసుపొగు రాంబాబు, కత్తి ప్రసంగి, దావీదు, దానయ్య పాల్గొన్నారు.

● గురజాల మండలం తేలుకుట్లకు చెందిన కుసుమకుమారి ఇంటర్ పూర్తి చేసి బీటెక్ చదివేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడం ఎమ్మెల్యే యరపతినేని దృష్టికి వచ్చింది. ఎమ్మెల్యే స్పందిస్తూ బీటెక్ పూర్తయ్యేవరకు ఏడాదికి రూ.50వేల చొప్పున నాలుగేళ్లపాటు అందిస్తానని హామీనిచ్చారు. మంగళవారం తొలివిడతగా రూ.50వేలను విద్యార్థినికి అందించారు. మాచర్ల-కర్నూల్‌కు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని టీడీపీ నేతలు, గురజాల పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యరపతినేని చెప్పారు.

● టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రైతులు సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన రైతులకు రాయితీపై ఆయన కందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో సంధ్యారాణి, అధికారులు, రైతులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

సీపీఆర్‌సీ కార్డులతో కౌలు రైతులకు ఎంతో మేలు

సత్తెనపల్లి రూరల్, జూలై 2: సీసీఆర్‌సీ కార్డులతో కౌలురైతులకు ఎంతోమేలు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాదు అన్నారు. మండలంలోని నందిగామలో మంగళవారం పంట సాగు హక్కుపత్రాలు సీసీఆర్‌సీపై రైతులు, కౌలురైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తమ పొలం కౌలుకుచేసే రైతులకు సాగుహక్కుపత్రాలు ఇవ్వటంలో సహకరించాలన్నారు. దీనివల్ల భూయజమానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. కౌలు రైతులు ఈ పత్రాలు పొందటం ద్వారా పంట రుణం, విత్తనాల సబ్సిడీ, పంటల బీమా, పంట నష్టపరిహారం మాత్రమే పొందగలరని, భూమిపై కౌలు రైతులకు ఎటువంటి హక్కు ఉండదన్నారు. ఈ విషయాన్ని భూయజమానులు గమనించి కౌలురైతులకు సహకరించాలన్నారు. అనంతరం పలువురు రైతులకు సీసీఆర్‌సీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళీ, సత్తెనపల్లి ఆర్డీవో మురళీకృష్ణ, ఏవో శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు ఆళ్ల అమరేశ్వరరావు, టీడీపీ నాయకులు ఆళ్ల సాంబయ్య, చెంబేటి బొల్లయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

● ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



సీఎం చంద్రబాబుకు నియోజకవర్గ సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

మాచర్లటౌన్, జూలై 2: దశాబ్దాల కాలంగా మాచర్ల నియోజకవర్గంలో సాగు, తాగునీరు అందని వెల్దుర్తి మండలంలో వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించారు. మాచర్ల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు బుగ్గవాగు మంచినీటి పథకం పనులు ప్రారంభించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో మంచినీటి కుళాయి కనెక్షన్ల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంతోపాటు ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలను సానుకూలంగా విని త్వరలోనే పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు.



మొక్కలు నాటుతున్న బీజేపీ, టీడీపీ నేతలు

మొక్కలు నాటుదాం.. స్వచ్ఛ ప్రకృతిని కల్పిద్దాం

● బీజేపీ పట్టణ అధ్యక్షుడు క్రాంతికుమార్

మాచర్లటౌన్, జూలై 2: మొక్కలు నాటుదాం.. రేపటి తరాలకు స్వచ్ఛ ప్రకృతిని కల్పిద్దామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్ అన్నారు. ప్రధాని మోదీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల బుద్ధుని శివాలయం ఆవరణలో మంగళవారం బీజేపీ, టీడీపీ నేతలు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యేచూరి సురేష్, యువ మోర్చ అధ్యక్షుడు మారం వంశీకృష్ణ, టీడీపీ నాయకులు జలమయ్య భవాని శంకర్, చల్లా హరిబాబు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం

అచ్చంపేట, జూలై 2: అచ్చంపేటలోని స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో స్నేహహస్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఏ చదువుతున్న నందమూడి తరుణ్‌కు రూ 30వేల చెక్కును ఎంఈవో రావిపాటి నరసింహారావు చేతుల మీదుగా అందించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో తరుణ్‌కు ఫీజుల నిమిత్తం ఫౌండేషన్ ఈ ఆర్థిక సహాయం అందించింది. అలాగే ఇప్పటి విద్యాసంవత్సరానికిగాను రూ.30వేలను ఎంఈవో ద్వారా విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ చెంచయ్య, శ్యామలరావు, పోపూరి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ తాయి కరిముల్లా బాబు పాల్గొన్నారు.

నెల రోజుల లోపే హామీల అమలు చారిత్రాత్మకం

క్రోసూరు, జూలై 2: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపే ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేసే దిశగా చర్యలు తీసుకోవటం చారిత్రాత్మకమని క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్‌లు కాంద్రు కాశయ్య, ఏపూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం క్రోసూరులో వారు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే మెగా డీఎస్సీ, పెన్షన్‌లు రూ 4వేలకు పెంపు, ల్యాండ్‌టైట్లింగ్ యాక్ట్ రద్దు మొదలైనవి అమలుచేశారని, జూలై 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు రూ.4వేల కోట్లకు పైగా పెన్షన్‌లను పంపిణీ చేశారన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు జుజ్జూరి వెంకటరావు, అనుమాల పూర్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు తోక వెంకటరావు, షేక్ హసాన్, దుద్దుల యోహాన్ తదితరులు ఉన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు: ఎస్‌ఐ రాజేష్

బెల్లంకొండ, జూలై 2: బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం బెల్లంకొండ పోలీసుస్టేషన్‌లో బెల్టుషాపులు నిర్వాహకులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకనుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఒక్కో గ్రామానికి ఒక పోలీసు సిబ్బందిని నియమించామని, వారు సమాచారం ఇస్తే విక్రేతలను వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఏఎస్‌ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్ల కొరతను భర్తీ చేయాలి



డీఈవో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందిస్తున్న రామాంజిరెడ్డి

వెల్దుర్తి, జూలై 2: వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టీచర్ల కొరతను భర్తీ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి మంగళవారం డీఈవో వెంకటేశ్వరరావును కోరారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు రామాంజిరెడ్డి డీఈవోను కలిశారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే ప్రవీణ్



నారా లోకేశ్‌ను కలసి బొకే అందిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, జూలై 2: రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలసి బొకే అందించారు. లోకేశ్ గృహంలో మంగళవారం కలసి ఎమ్మెల్యే ప్రవీణ్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించినట్టు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.

డయేరియా కేసులు నమోదుకావడానికి వీల్లేదు...

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు



ప్రసంగిస్తున్న పాముల సంపూర్ణమ్మ

రెంటచింతల, జూలై 2: మండలంలోని ఏ గ్రామంలో కూడా డయేరియా కేసులు నమోదు కావడానికి వీల్లేదని పారిశుధ్యం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీటీసీలు కోరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ అధ్యక్షత వహించారు. సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రతి 15 రోజులకోసారి ఓవర్ హెడ్ ట్యాంక్‌లను క్లోరినేషన్ చేయాల్సి ఉన్నా ఆ పని చేయడంలేదని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు 2లక్షల 59వేల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు లక్ష 25వేల పనిదినాలు కల్పించడం జరిగిందని ఏపీవో జయచంద్ర చెప్పారు. ఎంపీపీ సంపూర్ణమ్మ మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకానికి ముందుకొస్తే నూరుశాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఎంపీడీవో శంకరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మురికికాలువల్లోని మంచినీటి పైపులను తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఏవో బ్రహ్మారెడ్డి, పీఆర్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వై.శౌర్రెడ్డి, ఏఈలు శ్రీనివాసరావు, నరేంద్రారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాప్తిపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్

క్రోసూరు, జూలై 2: డెంగీ వ్యాధుల వ్యాప్తి పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ అన్నారు. మంగళవారం క్రోసూరు పీహెచ్‌సీలో ఆయన డెంగీవ్యాధి పరీక్షలు, మలేరియా కేసుల నమోదు, ఔట్ పేషెంట్ల హాజరు మొదలైన రికార్డులను పరిశీలించారు. డెంగీ వ్యాధులను నిర్ధారించే పరికరాలను, మందులను సిద్ధంగా ఉంచుకోవటంతో పాటు అనుమానిత కేసుల గురించి రిజిస్టర్‌లో నమోదుచేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు. ఆయన వెంట వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

చంద్రబాబు నేతృత్వంలో పాఠశాల విద్య బలోపేతం

రెంటచింతల, జూలై 2: సీఎం చంద్రబాబు నేతృత్వంలో పాఠశాల విద్యను బలోపేతంచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అందులో భాగంగా వేలాది టీచర్ పోస్టుల భర్తీకి నడుం బిగించారని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. మంగళవారం రేగులమాణ్యంలో ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.రమేష్, టీడీపీ టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్‌రెడ్డి,బాలస్వామి, సిద్దయ్య, కొండలు, గోపయ్య, హనుమంతరావు, పీహెచ్‌సీ మాజీ చైర్మన్ బి.రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, ప్రభురాజ్‌యాదవ్ పాల్గొన్నారు.

చలంచర్లపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

సత్తెనపల్లి, జూలై 2: పట్టణానికి చెందిన మునిసిపల్ చైర్మన్ భర్త చలంచర్ల సాంబశివరావు నుంచి తనకు ప్రాణహాని ఉన్నందున తగిన రక్షణ కల్పించాలని కోరుతూ పట్టణానికి చెందిన కేదారి వెంకటరావు మంగళవారం రాత్రి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాను గృహ నిర్మాణాలు చేస్తుండగా మునిసిపల్ అనుమతులు ఇప్పిస్తానని సాంబశివరావు తన వద్ద రూ.4.50లక్షలు అన్యాయంగా వసూలు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోతే శ్లాబు వేసిన ఇంటిని సైతం కూల్చి వేయిస్తానని, ఆ సమయంలో మంత్రి తన చేతిలో ఉన్నాడని భయభ్రాంతులకు గురి చేశాడన్నారు. డబ్బు ఇవ్వకపోతే తనను చంపేస్తానని కూడా బెదిరించాడన్నారు. తన డబ్బును ఇప్పించాలని, అతని నుంచి రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై పట్టణ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విచారించి చట్టపరంగా సాంబశివరావుపై కేసు నమోదుచేస్తామని తెలిపారు.

చలంచర్ల సాంబశివరావు అక్రమాలపై విచారణ జరపాలి

మునిసిపల్ చైర్మన్ భర్త చలంచర్ల సాంబశివరావు అరాచకాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ భర్త మూడేళ్లుగా షాడో చైర్మన్‌గా వ్యవహరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సాంబశివరావు పట్టణంలో ఏ నిర్మాణం జరిగినా తన అనుచరులను పంపించి డబ్బులు వసూలు చేసేవాడన్నారు. బాధితుడు కేదారి వెంకటరావు మాట్లాడుతూ సాంబశివరావుపై ముఖ్యమంత్రికి, హోంమంత్రికి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

జేసీ తనిఖీ



రేషన్ బియ్యం వాహనాన్ని తనిఖీ చేసిన జేసీ శ్యామ్ ప్రసాదు

సత్తెనపల్లి, జూలై 2: పల్నాడు జాయింట్ కలెక్టర్ ఎం శ్యామ్‌ప్రసాదు మంగళవారం సాయంత్రం పట్టణంలోని రేషన్ బియ్యం పంపిణీ వాహనాన్ని తనిఖీ చేశారు. రేషన్ కార్డుదారులతో మాట్లాడారు. కార్డుదారులకు అందిస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. కొలతలు వేశారు. బియ్యం ఇస్తున్న వాహనదారులకు పలు సూచనలు చేశారు. కార్డుదారులందరికీ తప్పని సరిగా రేషన్ సరుకులు అందించాలన్నారు. ఆయనతో పాటు ఆర్డీవో మురళీ కృష్ణ, తహసీల్దార్ ఉష, సివిల్ సప్లయిస్ డీటీ అరుణ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్ అద్దె కారు ధ్వంసం



ధ్వంసమైన కారు

మాచర్లటౌన్, జూలై 2: మాచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు అద్దె కారును మంగళవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కమిషనర్ కారును సోమవారం రాత్రి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పార్కు చేశారు. మంగళవారం ఉదయం కార్యాలయంకు రాగా కారు అద్దాలు ధ్వంసమై ఉండడాన్ని గుర్తించి పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ధ్వంసమైన కారును పరిశీలించి కేసు నమోదు చేశారు.

నాగిరెడ్డి సేవలు ప్రశంసనీయం



ఐఎస్ నాగిరెడ్డి దంపతులను సన్మానించిన దృశ్యం

సత్తెనపల్లి, జూలై 1: వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఐఎస్ నాగిరెడ్డి అందించిన సేవలు ప్రశంస నీయం అని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలోని సుగాలి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన నాగిరెడ్డి వీడ్కోలు అభినందన సభ సోమవారం పాఠశాల ఆవరణలో జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్పలత మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడారంగ అభివృద్ధికి నాగిరెడ్డి చేసిన సేవలు అభినందనీయం అన్నారు. ఆ సందర్భంగా నాగిరెడ్డి దంపతులను ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వి.వి.హరినాథ్, లక్ష్మీపతి, శ్రీనివాసరావు, చిన్నబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాచర్లలో చైన్ స్నాచింగ్

మాచర్లరూరల్, జూలై 2: మాచర్ల పట్టణంలోని 14వ వార్డులో మహిళ మెడలో బంగారు చైను గుర్తు తెలియని దుండగుడు దొంగిలించాడు. మంగళవారం రాత్రి రామాలయానికి వెళ్లి ఇంటికి వెళ్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చి మెడలో బంగారు గొలుసు దొంగిలించి పారిపోయాడు. బాధితురాలు జల్ల లక్ష్మి మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


విద్యుత్ ప్రాజెక్టు ఏడీఈగా రత్తయ్య



రత్తయ్య

రెంటచింతల, జూలై 2: సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఏడీఈగా(సివిల్) రత్తయ్యను నియమిస్తూ ఏపీ జెన్‌కో ఎండీ చక్రధరబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్ఈ వెంకటరమణ చెప్పారు. ఈయన ఇక్కడ 2007నుంచి 2018వరకు పనిచేసి డిప్యూటేషన్‌పై పీహెచ్‌సీల నిర్మాణానికి ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటిదాకా ఏఈగా పనిచేసిన రత్తయ్యకు ఏడీఈగా ఉద్యోగోన్నతి కల్పించారు. కాగా టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఏఈఈ ఉమాదేవి బదిలీ అయ్యారు. ఇబ్రహీం పట్టణం నార్ల తాతారావు థర్మల్ పవర్‌స్టేషన్‌కు బదిలీచేస్తూ ఏపీ జెన్‌కో ఎండీ చక్రధరబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం విధుల నుంచి రిలీవైనట్లు ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ చెప్పారు.

యువకుడి మిస్సింగ్ కేసు నమోదు



రామ్‌శ్రవణ్ (ఫైల్‌ఫోటో)

మాచర్ల రూరల్, జూలై 2: పట్టణ పోలీస్‌స్టేషన్లో మంగళవారం యువకుడు మిస్సింగ్ కేసు నమోదైంది. పట్టణంలోని 4వ వార్డు నెహ్రూనగర్ 2వ లైన్ పోలేరమ్మ గుడి వద్ద నివాసముంటున్న 21 ఏళ్ల గుండెబోయిన రామ్‌శ్రవణ్ ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి అంజిబాబు మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్లో తన కుమారుడు మిస్సింగ్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అమరావతిలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

అమరావతి, జూలై 2: ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా అమరావతిలో పల్నాడు జిల్లా బీజేపీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఆలోకం సుధాకర్‌బాబు, పూర్ణచంద్రరావు, కె.వెంకటేశ్వరరావు, ఎం.వెంకటేశ్వరరావు, మద్ది ధాత్రినారాయణ, ఎన్ రాంబాబు, జి.వెంకటరమణ, జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

అమరేశ్వరాలయం హుండీ ఆదాయం రూ.21 లక్షలు

అమరావతి, జూలై 2: అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో గత నాలుగు నెలల నుండి హుండీల ద్వారా రూ.21లక్షల ఆదాయం లభించినట్లు ఈఓ వేమూరి గోపి తెలిపారు. మంగళవారం హుండీల లెక్కింపు జరిగినట్లు ఈఓ తెలిపారు. అన్నదానం ద్వారా రూ.1.56లక్షల ఆదాయం లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైతన్యగోదావరి బ్యాంక్ సిబ్బందితో పాటు గుంటూరు, నర్సరావుపేట, జగ్గయ్యపేట, విజయవాడకు చెందిన సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం రికార్డుల పరిశీలన

క్రోసూరు, జూలై 2: క్రోసూరు ఎంఈవో ఏకుల ప్రసాదరావు మంగళవారం మండలంలోని పీసపాడు ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకం రికార్డులను పరిశీలించారు. భోజన మెను పరిశీలించి భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో-2 గణేష్, హెచ్‌ఎంలు తదితరులు ఉన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

జిల్లాలో 98.75 శాతం పింఛన్‌ల పంపిణీ

నరసరావుపేట, జూలై 2: పల్నాడు జిల్లాలో దాదాపు పింఛన్‌ల పంపిణీ పూర్తయింది. 98.75 శాతం పింఛన్‌లను పంపిణీ చేశారు. సోమవారం ఒక్కరోజే 94 శాతం వరకు పింఛన్‌లను లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారం కూడా పింఛన్‌ల పంపిణీ కొనసాగించారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్ అందజేశారు. జిల్లాలో 2,79,975మంది పింఛన్ దారులు ఉన్నారు. వీరిలో 2,76,475 మందికి పింఛన్ పంపిణీ చేశారు. మొత్తం రూ.190,95,33,500 పంపిణీ చేయాల్సి ఉండగా రూ 188,57,60,000 పంపిణీ చేశారు. ఇంకా 3,500 మందికి పింఛన్ అందజేయాల్సి ఉండగా వీరందరూ అందుబాటులో లేరని చెబుతున్నారు.

పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు

● మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి



శ్రీనివాసనగర్‌లో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రవిచంద్రారెడ్డి

నరసరావుపేట రూరల్, జూలై 2: పట్టణంలో పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో మార్నింగ్ విజిట్‌లో భాగంగా మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి 9వ వార్డు శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాలలో మునిసిపల్ కార్మికులు నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులోని కాల్వల్లో సిల్టు తీయటం, రోడ్డుకు ఇరువైపులా ఉండే పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లను తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖాళీ ప్రదేశాల్లో ఏర్పడిన పిచ్చి మొక్కలు పిచ్చి చెట్లను సంబంధిత స్థల యజమానులకు నోటీసు ఇచ్చి వాటిని తొలగింపచేయాలని ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో తొమ్మిదో వార్డు ఇంచార్జ్ వాసిరెడ్డి రవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ కౌలురైతు గుర్తింపు కార్డులు పొందాలి

● మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు

నరసరావుపేట రూరల్, జూలై 2: అర్హులైన కౌలు రైతులందరూ గుర్తింపు కార్డులు పొందాలని మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు పిలుపునిచ్చారు. మండలంలోని పెదరెడ్డిపాలెంలో గ్రామ సర్పంచి ఇండ్లమూరి రామారావు అధ్యక్షతన వ్యవసాయ శాఖ వారు కౌలు రైతులకు, భూ యజమానులకు పంట సాగు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు కౌలు రైతులతో మాట్లాడుతూ గ్రామంలోని కౌలు రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పంటసాగు హక్కు పత్రానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. తదుపరి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన కౌలు రైతులకు పంటసాగు హక్కు పత్రం అందించడం జరుగుతుందన్నారు. సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను, పంట సాగు హక్కు పత్రాలను గ్రామ సర్పంచి ఇండ్లమూరి రామారావు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి శివనాగిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.పవన్ కుమార్, గ్రామ రైతులు, కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్ వృద్ధాశ్రమంలో భారతికి, గుంటూరు కాటూరి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న మారాసు జనార్ధన్‌కు పింఛను అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత

నరసరావుపేట రూరల్, జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పింఛన్ల పంపిణీలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఎంతగానో కృషిచేస్తున్నారు. సుదూరంగా వృద్ధాశ్రమంలో, పలు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి సైతం వారి వద్దకు వెళ్ళి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. నరసరావుపేట మండలం పెదరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బుల్లినేని భారతికి నకరికల్లు మండలం శాంతినగర్‌లోని ఓ వృద్ధాశ్రమంలో, కాటూరి వైద్యశాలలో చికిత్స పొందుతున్న మారాసు జనార్ధన్‌రావుకు గ్రామ సచివాలయ సిబ్బంది భాగ్యలక్ష్మి, పవన్ వారి వద్దకు వెళ్ళి పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో వారివెంట గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న, భక్తులు, చక్రతీర్థం కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో చక్రతీర్థం, ధ్వజారోహణ

నరసరావుపేట టౌన్, జూలై 2: పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో ఉన్న గోదా పద్మావతి సహిత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం చక్రతీర్థం, ధ్వజారోహణ నిర్వహించారు. ముందుగా పూర్ణాహుతి, బలిహరణ, తీర్థప్రసాద వితరణ, చూర్ణోత్సవం జరిగింది. ద్వాదశ ఆరాధన, శ్రీపుష్పయాగం చేశారు, ఆయా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు మల్లెపెద్ది సాంబశివరావు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వీపర్ నాగయ్యకు సన్మానం

వినుకొండ టౌన్, జూలై 2: వినుకొండ మున్సిపాలిటీలో 30 సంవత్సరాలుగా స్వీపర్‌గా సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన నూనె నాగయ్య మున్సిపల్ సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ కృష్ణవేణి నూనె నాగయ్య చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా కార్మిక నాయకుడిగా అనేకమంది మున్సిపల్ అధికారుల మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవలు, యూనియన్ నాయకులు సంపెంగుల రాజు, సీపీఐ నాయకులు చంద్రపాటి షైదా, శీను తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో

ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు అనుమతి: ప్రిన్సిపాల్

నరసరావుపేట టౌన్, జూలై 2: నరసరావుపేట పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఏఐసీటీఈ నుంచి అనుమతి లభించిందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కళాశాలలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరనుంచే ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు అనుమతి లభించిందన్నారు. నేటి సమాజంలో అధిక ఉద్యోగ అవకాశాలు ఉన్న ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంబీఏ కోర్సుతో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్‌తో సహా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఎంసీఏ గ్రాడ్యుయేట్లు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటీ, కన్సల్టింగ్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు. ఐసెట్ కౌన్సెలింగ్ ద్వారా సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ డీ యోగేశ్వరరావు, వై శ్రీకాంత్, ఏ కోటేశ్వరరావు, కే బాజీ తదితరులు పాల్గొన్నారు.

కొనకంచివారిపాలెంలో పశు వైద్య శిబిరం

రొంపిచర్ల, జూలై 2: మండలంలోని కొనకంచివారిపాలెంలో సంగం డెయిరీ ఆధ్వర్యంలో మంగళవారం పశు వైద్య శిబిరం జరిగింది. వైద్యులు ప్రసాదు, ఉమామహేశ్వరరావు, ఆంజనేయులు, సుమశ్రీలు పశువులకు పరీక్షలు నిర్వహించారు, సూలు, గాలికుంటు వ్యాధి, సాధారణ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సుమారు వంద పశువులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు పొనుగోటి శివానందం, పొనుగోటి వెంకటేశ్వర్లు, గరికపాటి తాతయ్య, పాపారావు, ముంద్రు హనుమ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, జూలై 2: నరసరావుపేట నియోజకవర్గంలో నిలిచిపోయిన ముస్లిం మైనారిటీలకు చెందిన అభివృద్ధి పనులన్నీ తక్షణమే పునఃప్రారంభించి పూర్తిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం మునిసిపల్ అతిథి గృహంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది, విద్య, వక్ఫ్‌బోర్డు, ఉర్దూ అకాడమీ, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో చూపించినట్లు నిర్లక్ష్యం చూపిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. వాటిని జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిలిపివేయడం దుర్మార్గం అన్నారు. త్వరలో ఆయా పనులన్నింటినీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకోసం పనిచేయాలనే లక్ష్యంతోనే రాజకీయాలలోకి వచ్చామని, ప్రజలకు మేలు జరిగే పథకాలను నీరుగారుస్తానంటే చూస్తూ ఊరుకోనన్నారు. అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వానికి అత్యంత కీలకం అన్నారు. అన్ని పనుల్ని వీలైనంత త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, మైనారిటీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

సంక్షేమ పథకాలందించేందుకు బ్యాంకింగ్ సేవలు కీలకం

నరసరావుపేట టౌన్, జూలై 2: ప్రస్తుతం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల విషయంలో బ్యాంకుల చొరవ అత్యంత కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం పట్టణంలో బ్యాంకు మేనేజర్లతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రానున్న రోజులలో అందించే సంక్షేమ పథకాలన్నీ బ్యాంకుల ద్వారానే ప్రజలకు చేరుతాయన్నారు. ప్రజలకు మేలైన సదుపాయాలతో బ్యాంకింగ్ సర్వీసులు అందించాలని కోరారు. చాలా బ్యాంకులలో సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజలు లేకుంటే బ్యాంకింగ్ సర్వీసు లేదన్నారు. ప్రజలు మేలైన సేవలందించాలని కోరారు. ఒక్క రోజులో పెన్షన్ డబ్బులు సచివాలయం సిబ్బందికి అందజేయడంలో వారికి అభినందనలు తెలిపారు. పథకాల సొమ్ము చేరవేయడంలో బ్యాంకులది కీలక పాత్ర అన్నారు.

కాశినాయన ఆశ్రమంలో మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే జీవీ



కాశినాయన (జ్యోతి) శిష్యులు రామచంద్రస్వామితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూలై 2: పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులోని కాశినాయన ఆశ్రమాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం సందర్శించారు. ఆశ్రమంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా కాశినాయన జ్యోతి ఆశ్రమం కాశినాయన శిష్యుడు రామచంద్ర నాయనను కలిసి అన్నదాన కార్యక్రమంపై చర్చించారు. త్వరలో జరగనున్న తొలిఏకాదశి పండుగ సందర్భంగా వినుకొండ కాశినాయన ఆశ్రమంలో భారీ అన్నదాన కార్యక్రమంతోపాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిచనున్నట్లు రామచంద్రస్వామి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు మాట్లాడుతూ ఎన్నికల ముందు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశామని, ప్రజలు భారీ మెజార్టీతో నన్ను గెలిపించారన్నారు. ఎంతోమంది పేదల ఆకలి తీరుస్తూ స్వామి సేవలు చేస్తున్న ప్రతి ఒక్కరికి ముందుగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు బుజ్జి, కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు, జానీ, పువ్వాడ కృష్ణ, శివశక్తి మేనేజర్ రమణ, ఆంజినేయరెడ్డి, స్వామివారి మహిళా శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహకారంతో విద్యార్థులు రాణించాలి

● ఇర్లపాడు సర్పంచ్ వెనిగండ్ల రమాదేవి



ఇర్లపాడులో స్కూల్‌కిట్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ రమాదేవి

ఇర్లపాడు (శావల్యాపురం) జూలై 2: ప్రభుత్వ పాఠశాలలలోని పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని బాగా రాణించాలని సర్పంచ్ వెనిగండ్ల రమాదేవి అన్నారు. మండలంలోని ఇర్లపాడు ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం దించిన స్కూల్‌కిట్స్‌ను సర్పంచ్ చేతులమీదుగా మంగళవారం విద్యార్థులకు అందజేశారు. సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు కూడా ప్రభుత్వం అన్ని సౌకర్యాలను అందిస్తుందని, నాణ్యతలో రాజీపడకుండా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాం, బూట్లు, సాక్సులు, బెల్టులు తదితర విద్యాసామగ్రిని ఇచ్చి విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన అందించి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకందించేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని హెచ్ఎం వల్లభనేని శ్రీనివాసరావుకు సూచించారు.

99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



నరసరావుపేట ఆస్పత్రిలో పింఛన్ పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది

బొల్లాపల్లి, జూలై 2: మండలంలోని ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లను 99 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో పీ విజయకుమార్ తెలిపారు. గండిగనుముల గ్రామానికి చెందిన వాకడావత్ బాలూనాయక్ నరసరావుపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సచివాలయ సిబ్బంది అక్కడకు వెళ్ళి పింఛన్లను పంపిణీ చేశారు. దీంతో ఆయన ఆనందం వ్యక్తంచేసి ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు.



పేరూరుపాడులో అంగన్‌వాడీ సెంటర్‌కు ఆర్థికసాయం చేస్తున్న యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు

అంగన్‌వాడీ కేంద్రానికి దాతల సాయం

బొల్లాపల్లి, జూలై 2: మండలంలోని పేరూరుపాడులోని ఎస్సీ అంగన్‌వాడీ సెంటర్‌కు దాతల సాయంతో కావాల్సిన సామగ్రిని మంగళవారం అందజేసినట్లు వెల్లటూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఆర్ పద్మజారాణి తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో దాతల సాయంతో యంగ్ స్టార్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెనుమాల వెంకటేశ్వర్లు, గ్రామానికి చెందిన కాసరగడ్డ గోవిందరాజులు ఫ్యాన్‌లు, చాపలు, వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మజారాణి గ్రామస్థుల సాయాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, గంగినేని రమణయ్య, రాచపల్లి ఏడుకొండలు, పిట్టల చిన గోవిందు, కాట్ల గురునాథం, నరసింహారావు, ఫ్రాన్సిస్, ఆళ్ళ పెద కోటయ్య, అంగన్‌వాడీ కార్యకర్త పీ కుమారి, అందజమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వాలి

● టీఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ విష్ణునాయక్

వినుకొండటౌన్, జూలై 2: పల్నాడు జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేకంగా టెట్ కమ్ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వాలని ట్రైబల్ రైట్స్ ఫోరమ్ (టీఆర్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ విష్ణునాయక్ ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందచేశారు. గిరిజనులు ఆర్థికంగా ఏమాత్రం ఖర్చు పెట్టుకోలేని స్థితిలో ఉన్నారని, ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మెరుగైన కోచింగ్ సౌకర్యం కల్పిస్తేనే ప్రస్తుతం టెట్‌కమ్ డీఎస్సీలో అత్యధిక పోస్టులు పొంది, రాణించే అవకాశం ఉందని తెలిపారు.

ఈపూరు పాఠశాలలో విద్యా కిట్లు పంపిణీ

ఈపూరు, జూలై 2: ఈపూరు హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం విద్యా కానుక కిట్లను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు రాపర్ల మురళి, మీసాల ప్రసాదు, చాపల మల్లయ్య, బొల్లా సుబ్బారావు, దారా భాగ్యరావు, జగం ముసలయ్య, గుంటకల లక్ష్మయ్య ముద్దా శ్రీను, మద్దం శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై పెదకంచర్లలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● పాఠశాల హెచ్ఎం శ్రీరామ్ నాయక్

వినుకొండ, జూలై 2: సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పాఠశాల హెచ్ఎం శ్రీరామ్ నాయక్ తెలిపారు. మండలంలోని పెద్ద కంచర్ల జిల్లా పరిషత్ పాఠశాలల్లో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సీజల్ వ్యాధులపై గ్రామంలోని పలు వీధుల్లో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం శ్రీరామ్‌నాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డయేరియా, మలేరియా, డెంగీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యాధిసోకిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన సూచనలు సలహాలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంసీ ప్రభాకర్, డీడబ్ల్యూఎస్ పల్నాడు జిల్లా కన్సల్టెంట్స్ రమేష్, పంచాయతీ సెక్రటరీ మోహన్‌చంద్, ఏఎన్ఎం దీవెనమ్మ, ఏఈ సాయిచంద్ ఆశావర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కారుమంచి సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా సురేంద్రబాబు



సురేంద్రబాబును సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

కారుమంచి (శావల్యాపురం) జూలై 2: మండలంలోని కారుమంచి సొసైటీ కార్యాలయంలో పర్సన్ ఇన్చార్జిగా నర్రా సురేంద్రబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దుచేసి తాత్కాలికంగా పర్సన్ ఇన్చార్జిలను నియమించింది. కారుమంచి సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా సురేంద్రబాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు సొసైటీ సీఈవో యేరువ వెంకట నారాయణ తెలిపారు. బాధ్యతలు స్వీకరించేందుకు కార్యాలయాకి వచ్చిన సురేంద్రబాబును టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు రాయితీలపై అందించే విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొరత లేకుండా చూడాలని, రైతులకు పంటల పెట్టుబడుల నిమిత్తం రుణాలను మంజూరు చేయాలని కోరారు. టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు యరమాసు కోటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గోపాళం శివప్రసాద్, కారుమంచి ఎంపీటీసీ యూనిట్ ఇన్చార్జి కోటా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

అంగలూరు (ఈపూరు) జూలై 2: మండలంలోని అంగలూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న 70మంది విద్యార్థులకు నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిశోర్ ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోగుల సుబ్బయ్య, బొల్లా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

వినియోగదారుల యాప్‌లోనే బిల్లులు చెల్లించాలి: ఈఈ

చిలకలూరిపేట, జూలై 2: రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం ఇకనుంచి ఫోన్ పే, గూగుల్‌పే, పేటీఎం తదితర యూపీఐ యాప్‌ల ద్వారా నేరుగా చెల్లించటానికి అవకాశం లేదని విద్యుత్‌శాఖ ఈఈ సీహెచ్ రమేష్ మంగళవారం తెలిపారు. ఇక నుంచి ఏపీసీపీడీసీఎల్ కన్జ్యూమర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని దాని ద్వారా బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. ఏపీసీపీడీసీఎల్‌లోకి వెళ్ళి అనంతరం ఫోన్ పే, గూగుల్‌పే, పేటీఎం ఇతర యాప్‌లను ఉపయోగించుకొని చెల్లింపులు చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా డెబిట్, క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్, వ్యాలెట్లను కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన వెల్లడించారు.

1నే జీతాలపై ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 2: నాలుగున్నరేళ్ల తరువాత ఒకటో తేదీన ఉద్యోగుల అందరి ఖాతాలలో జీతాలు జమకావడంపై ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగున్నరేళ్ళగా జీతాలు ఎప్పుడు పడతాయో అంటూ రాష్ట్రంలో ఉద్యోగులు పడిగాపులు గాసేవారని, అయితే వ్యవస్థలను గాడిన పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిసారించి ఏపీ ఉద్యోగులకు ఉపశమనం కల్పించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనతో రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే నాడు పెన్షన్లు కోసం మండుటెండలలో, వడగాల్పులలో వృద్ధులను తిప్పి 34మంది మరణాలకు బాధ్యుడయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. వలంటీర్లుతో పనిలేకుండా సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్క రోజులోనే పింఛన్లు పంపిణీ చేయవచ్చునని నాడు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ ఇద్దరూ చెప్పినా పట్టించుకోలేదన్నారు. నాడు పింఛన్ల పంపిణీకి మూడు రోజులు తీసుకుంటే నేడు ఒక్కరోజులోనే 95శాతం పూర్తిచేసిన ఘనత ప్రభుత్వానిదన్నారు.

కోళ్ళ లారీ బోల్తా... వెయ్యి కోళ్లు మృతి

యడ్లపాడు, జూలై 2: పదహారో నంబరు జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెయ్యి కోళ్ళు మృతిచెందాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నై నుంచి 2వేల బ్రాయిలర్ కోళ్లను లారీలో కోల్‌కతాకు తరలిస్తున్నారు. యడ్లపాడు మండలం తిమ్మాపురం జంక్షన్ వద్ద ముందు వెళుతున్న స్కూల్ బస్సు వేగం తగ్గించటంతో కోళ్లను తీసుకెళుతున్న లారీ డ్రైవర్ గమనించి లారీ వేగాన్ని తగ్గించాడు. అదే సమయంలో వెనుక అతివేగంతో వస్తున్న గుర్తు తెలియని ట్యాంకర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టి వెళ్ళింది. దీనితో కోళ్లను తరలిస్తున్న లారీ రోడ్డు డివైడర్‌పై బోల్తా పడింది. ఈ సంఘటనలో సుమారు వెయ్యి కోళ్ళు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా ఆంజనేయస్వామి తిరునాళ్ల

బొల్లాపల్లి, జూలై 2: మండలంలోని నెహ్రూనగర్ తండాలో ఆంజనేయస్వామి తిరునాళ్ళ మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వేళ గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గ్రామంలో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి వాటిపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

4న విద్యా సంస్థల బంద్

చిలకలూరిపేట, జూలై 2: విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయా సంఘాల నాయకులు తెలిపారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల్లో నిగ్గు తేల్చాలని, కేంద్రం నిర్వహిస్తున్న అన్ని పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. కేజీ టూ పీజీ వరకు జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. బంద్ నోటీసులను పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు తెల్లబాటి సాహిత్, కొత్తపట్నం గోపి, అన్నం శ్రీనివాస్, కంచర్ల సన్ని, నాయుడు సాయిశ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులోకి వచ్చిన ఆర్వో ప్లాంట్ వద్ద ఉపాధ్యాయులు, గ్రామస్థులు

రూ.25వేలతో వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

వినుకొండ టౌన్, జూలై 2: మండలంలోని నాగులవరం జిల్లా పరిషత్ పాఠశాల్లో విద్యార్థులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు, గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ పునరుద్ధరణకు పాఠశాల పూర్వ విద్యార్థి గద్దల బాబు (స్టాంప్ రైటర్) రూ.25వేలు వెచ్చించి ప్లాంట్ మరమ్మతులు చేయించారు. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి గద్దల బాబును పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.షన్మోహన్‌రావు, విద్యాకమిటీ ఛైర్మన్ ఏడుకొండలు, సర్పంచి నూనె కోటేశ్వరరావు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు వెకంటేష్ రెడ్డి, లింగారెడ్డి, రమణారెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు లక్ష్మి, యలమందరావు, లక్ష్మీశిరీష, పి.శ్రీనివాసరావు, దీప్తిలత, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పద్మకుమారి, శైలజ, అమరయ్య జక్రయ్య అభినందించారు.

శిథిలావస్థకు చేరిన డ్రాపు పరిశీలన



డ్రాపును పరిశీలిస్తున్న ఎన్నెస్పీ ఏఈ లక్ష్మీనారాయణ

మతుకుమల్లి (శావల్యాపురం) జూలై 2: అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని కారుమంచి డీపీ వద్ద శిథిలావస్థకు చేరిన మొదటి డ్రాపును ఎన్నెస్పీ ఏఈ పోట్లూరి లక్ష్మీనారాయణ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రాపు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో డ్రాపుకు ఇరువైపులా ఉండే బండిల్స్ దెబ్బతిని పొలాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మతుకుమల్లి మాజీ సర్పంచ్, రైతుసంఘం రాష్ట్ర నాయకులు ముంద్రు హనుమంతరావు ఇటీవల నర్సరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ శిథిలావస్థకు చేరిన డ్రాపును పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఎన్నెస్పీ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నెస్పీ ఏఈఈ లక్ష్మీనారాయణ డ్రాపును పరిశీలించారు. ఏఈఈ మాట్లాడుతూ డ్రాపునకు మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, గతేడాది కూడా రైతులు దీనిపై ఫిర్యాదుచేయగా నిర్మాణానికి ఎస్టిమేషన్లు సిద్ధం చేశామని, కానీ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. రీఎస్టిమేషన్‌లు తయారుచేసి ప్రభుత్వానికి పంపుతామని, నిధులు విడుదల కాగానే డ్రాపు నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు. రైతులు శాఖమూరి ప్రభాకరరావు, ముంద్రు హనుమాయమ్మ, లస్కర్లు దేవకాంతయ్య, వీరాంజనేయులు, చెన్నయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి: గట్టుపల్లి

శావల్యాపురం, జూలై 2: పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని, మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకొని ప్రతి ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని మండల బీజేపీ ప్రోగ్రాం ఇన్‌చార్జి గట్టుపల్లి శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని మండలంలోని వేల్పూరు, వెలమావారిపాలెం గ్రామాలలో బీజేపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికీ తిరిగి మొక్కలను అందజేసి ఇంటి ఆవరణలో మొక్కలను నాటించారు. వినుకొండ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి యార్లగడ్డ లెనిన్‌కుమార్ మొక్కల పంపిణీ నిమిత్తం సొంతఖర్చులతో 200 మొక్కలను అందజేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు వట్టెం శివాజీ, వట్టెం నాగలక్ష్మి, రాంపల్లి హనుమంతరావు, కాకుమాను నాగేశ్వరరావు, సూరాబత్తుని సుబ్బారావు, పోక శ్రీనివాసరావు పాల్గొన్నారు.